ప్రజాశక్తి
ఆదివారం 06 జులై 2025 5 కర్నూలు





ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో పనులకు భూమిపూజ చేస్తున్న మంత్రి టిజి.భరత్

విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా

స్మార్ట్ మీటర్లు మాకొద్దు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లు మాకు వద్దంటూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా చేశారు. సిపిఎం నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో విద్యుత్ చార్జీలు పెంచితే గగ్గోలు పెట్టిన చంద్రబాబు నాయుడు ఎన్నికలలో మమ్మలను అధికారంలోకి తెస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని, స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తామని ప్రగల్భాలు పలికి నేడు స్మార్ట్ మీటర్లు బిగించాలని విద్యుత్ అధికారులకు హుకుం జారీ చేశారని, ఇది చాలా దుర్మార్గమని దుయ్యబట్టారు. నారా లోకేష్ ఇంకొక అడుగు ముందుకేసి స్మార్ట్ మీటర్లను బిగించడానికి మీ ఇంటికి ఎవరైనా విద్యుత్ అధికారులు వస్తే స్మార్ట్ మీటర్లను పగలగొట్టండని మీకు అండగా మేము నిలబడతామని కారు కూతలు కూసి అధికారంలోకి రాగానే మాట తప్పి స్మార్ట్ మీటర్లను పెట్టడానికి అధికారులను ఉసిగొల్పడం ప్రజలను మోసగించడం కాదా అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ఆదాని కంపెనీలతో చేసుకున్న షెకీ ఒప్పందాన్ని రూ.750 కోట్లు లంచం తీసుకుని చేసుకున్నాడని పెద్ద ఎత్తున పత్రికలలో రావడం మనకందరికీ తెలుసునన్నారు. అటువంటి ఒప్పందాన్ని వ్యతిరేకించిన కూటమిపాలకులు ఈరోజు దాన్నే అమలు చేయడం అంతకంటే నీచమైన పని ఇంకొకటి ఉండదని నిప్పులు చెరిగారు. ప్రజలపై భారాలు వేయడంలో జగన్మోహన్ రెడ్డికి నారా చంద్రబాబు నాయుడుకి తేడా ఏమీ లేదని విమర్శించారు. ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆ తర్వాత ప్రజల సంక్షేమం గురించి మర్చిపోయి కూటమి ప్రభుత్వం భారాల మీద భారాలు మోపడం హేయమైన చర్యగా అభివర్ణించారు. నిత్యావసర వస్తువుల ధరల భారంతో ప్రజలు బాధపడుతుంటే ఇంకో వైపు నుంచి పన్నుల భారం, విద్యుత్ భారం వేసి ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు 9 ఏళ్ల పాలనలో విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల పైన భారాలు వేస్తే కాంగ్రెస్ వామపక్ష పార్టీలు కలిసి పెద్ద ఎత్తున అప్పటి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను చుట్టుముట్టి ప్రాణాలు సహితం లెక్కచేయకుండా చంద్రబాబు నాయుడు ఇంటికి సాగనంపారన్నారు. ఇప్పుడు కూడా కూటమి ప్రభుత్వానికి అదే గతి పడుతుందని గుర్తు చేశారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో అధికారం చేజిక్కించుకొని ఆ తర్వాత ప్రజలకు పంగనామాలు పెట్టిన చంద్రబాబు నాయుడుకు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. సిపిఎం ఈరోజు నుండి స్మార్ట్ మీటర్లు మాకొద్దంటూ వాడవాడల ప్రచారం నిర్వహించి ఈనెల 14వ తేదీ ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి విద్యుత్ సౌధ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామన్నారు. ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విద్యుత్ ఛార్జీల భారం నుండి బయట పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు విజయ్ ,ఎస్ఎండి షరీఫ్, కె రామకృష్ణ, అబ్దుల్ దేశాయ్, నగర కమిటీ సభ్యులు నాగస్వాములు ,మహబూబ్ బాషా, ఆర్.కృష్ణ, టి.మల్లికార్జున, బంగి పద్మావతి, జయమ్మ, కెవిపిఎస్ నగర నాయకులు గురుస్వామి కృష్ణ ,రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు గురుశేఖర్, సిఐటియు నగర నాయకులు దేవదాసు, కంరుంబీ, బదులు నిషా తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ కార్యాలయం ముందు ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్

జిజిహెచ్ అభివృద్ధికి ప్రాధాన్యత

రాష్ట్ర మంత్రి టిజి.భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు జనరల్ ఆస్పత్రి అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నామనిపరిశ్రమలు, వాణిజ్యం , ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టిజి. భరత్ పేర్కొన్నారు. కర్నూలు మెడికల్ కాలేజీ ప్రాంగణంలో వైరల్ రీసెర్చ్ డయాగ్నొస్టిక్ ల్యాబ్ భూమి పూజ కార్యక్రమంలో శనివారం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ సముదాయంలో వైరాలజీ (విఆర్‌డిఎల్) లేబరేటరీ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో మంత్రి భరత్ పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ... కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి , మెడికల్ కాలేజీ అత్యంత ప్రాముఖ్యం గలవని, ఇక్కడ నుండి ఎంతోమంది ప్రముఖ డాక్టర్లు ప్రాముఖ్యత చెందారని తెలిపారు. ఈ ఆసుపత్రిని అన్ని విధాల అభిటౌద్ధి పరిచే చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు , వైద్య సదుపాయం కల్పించే చర్యలు చేపడుతున్నామని అందులో భాగంగా వైరాలజీ ల్యాబ్ నిర్మాణానికి అనుమతులు తెప్పించుకున్నామని తెలిపారు. వైరాలజీ ల్యాబ్ అత్యంత సున్నితమైన వైద్య పరీక్షలు నిర్వహించే కేంద్రం. దానికి గాను భవనాన్ని ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా క్రొత్తగా నిర్మించతలపెట్టి ప్రత్యేకమగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో నిర్మాణాన్ని చేపడుతున్నామని ఇది మూడు నెలలలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు ఇచ్చామన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి ఎప్పటికప్పుడు ఈ ఆసుపత్రి అవసరాలు తెలియజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మొదలుపెట్టి నిధులు కేటాయించక ఆగిపోయిన ఓపి బ్లాక్ నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ మధ్యనే 120 స్లైస్ సిటి స్కానింగ్ ప్రారంభించామని తెలిపారు. పిపిపి పద్ధతిలో సేవలందిస్తున్న స్కానింగ్ విభాగానికి నెలకు దాదాపు రూ.30 లక్షలు చెల్లిస్తున్నామన్నారను. ,ఆ కార్యక్రమాన్ని ఆపివేసి సొంతంగా స్కానింగ్ ఏర్పాటు చేసుకునే చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. విఆర్‌డిఎల్ అధికారిని డాక్టర్ రేణుక మాట్లాడుతూ ఈ లేబరేటరీలో ఫ్లూ , డెంగ్యూ , మలేరియా, కోవిడ్ వంటి అన్ని ప్రమాదకర వ్యాధుల పరీక్షలు నిర్వహిస్తామని ఇందుకుగాను భవనం ప్రత్యేకంగా ఉండాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.60లక్షల వినియోగించి మూడు నెలల్లో పూర్తిచేసే చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ పనులు జరగటానికి సహకరించిన మంత్రి, ప్రిన్సిపల్, జిజిహెచ్ సూపరింటెన్‌డెంట్లకు కృతజ్ఞతలు తెలిపారు. మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి. శ్రీహరిరావు, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ, జిజిహెచ్ సూపరిన్‌టెన్‌డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు వైరాలజీ డిపార్టుమెంటు డాక్టర్ రేణుక, సంబంధించిన డాక్టర్లు పాల్గొన్నారు.

ఎపి మెడికల్ కౌన్సిల్ చైర్మన్ కు సన్మానం

కర్నూలు మెడికల్ కాలేజీలో డాక్టర్స్ మెడికల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమానికి వచ్చిన ఎపి మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరిరావును మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్లు సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఎంపిఎంసి చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు మాట్లాడుతూ కర్నూలు మెడికల్ కాలేజీ విద్యార్థిగా ఇక్కడే చదివి ఇక్కడి ప్రిన్సిపల్ , ఇంతమంది సీనియర్ డాక్టర్ల చేతులమీదుగా సన్మానమందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో మరిన్ని సంస్కరణలకు శ్రీకారం చుడతామన్నారు. విద్యార్థిగా డాక్టర్ శ్రీహరి రావు ఎంబిబిఎస్ 1985 లో కర్నూలు మెడికల్ కాలేజీలో చదివారు, అనంతరం పిజి రేడియాలజీ, మెడికల్ కాలేజీ తిరుపతిలో పూర్తి చేశారు. అనంతరం అప్నా ప్రెసిడెంట్ గా ఐఎంఎ ప్రెసిడెంట్ గా, ఎపిఎంసి వైస్ ఛైర్మెన్‌గా కూడా చేశానన్నారు. డాక్టర్ శ్రీహరిరావు ఎపి మెడికల్ కౌన్సిల్ చైర్మన్ కావడం ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టడం అన్నది కర్నూలు మెడికల్ కాలేజీకి ఎంతో గర్వ కారణమని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ అన్నారు.

డిజిటల్ అరెస్టు మోసం కాల్స్ అబద్ధం

-వాటికి ఎవ్వరూ స్పందించొద్దు -ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-కాల్స్‌ను బ్లాక్ చేసి పోలీసులకు సమాచారమివ్వాలి-కర్నూలు ఎస్‌పి విక్రాంత్ పాటిల్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్



డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్ళు వాట్సప్ / స్కైప్ ల ద్వారా వీడియో కాల్స్ చేసి మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని శనివారం కర్నూలు జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు. ఈ మోసాల్లో మోసగాళ్లు పోలీసు అధికారుల పేరుతో కాల్ చేస్తూ, మీ పేరు మీద నేరం జరిగిందని, లేదా అంతర్జాతీయ ఛీటింగ్, డ్రగ్స్, మనీ లాండరింగ్ కేసులు నమోదయ్యాయని, బెదిరింపులకు పాల్పడుతూ వారు వీడియో కాల్ ద్వారా పోలీస్ యూనిఫాం ధరించి మాట్లాడతారన్నారు. ఫేక్ బ్యాడ్జిలు చూపిస్తారన్నారు. నకిలీ ఐడిలు చూపిస్తూ నమ్మకం కలిగించే ప్రయత్నం చేస్తారన్నారు. ఫోన్ లేదా వీడియో కాల్ చేసి తాము సిబిఐ, ఇడి, "సైబర్ క్రైమ్ డివిజన్", "నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో", "ఇంటర్‌పోల్" వంటి కేంద్ర సంస్థల కు చెందిన వారిగా చెబుతారని అన్నారు. ఏదైనాఒక పార్సల్, మొబైల్, నంబర్, బ్యాంకు అక్కౌంట్ మీ పేరిట ఉందని, అందులో నేరపూరిత కార్యకలాపాలు సాగుతున్నాయని బెదిరించే ప్రయత్నం చేస్తారన్నారు. వీడియో కాల్ చేసి పోలీసు వేషధారణతో కనిపిస్తూ నకిలీ అరెస్ట్ వారెంట్ చూపిస్తారన్నారు. 'డిజిటల్ అరెస్ట్' లో మీరు ఈ వీడియో కాల్‌ను డిస్కనెక్ట్ చేయకుండా ఉండాలని, లేకపోతే అరెస్ట్ చేస్తామంటారన్నారు. డబ్బు చెల్లించమని బెదిరిస్తారు. మీ ఖాతాల్లో ఉన్న మొత్తం ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ చేయాలని గట్టిగా ఒత్తిడి చేస్తారన్నారు. వాస్తవికంగా పోలీసు శాఖలు లేదా కేంద్ర ఏజెన్సీలు వీడియో కాల్‌లో అరెస్టు లేదా విచారణ చేయవని అన్నారు. ఎప్పుడూ దయచేసి వెరిఫై చేయని నంబర్ల నుండి వచ్చిన కాల్‌లకు వ్యక్తిగత వివరాలు చెప్పవద్దన్నారు. అనుమానం కలిగిన వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేయడం గాని, www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదుగానీ చేయాలన్నారు. ఈ రకమైన మోసాల గురించి మీ కుటుంబ సభ్యులకు, మిత్రులకు తెలపాలన్నారు. ముఖ్యంగా వృద్ధులకు ఇంటి గృహిణులకు అవగాహన కలిగించాలన్నారు. ఎటువంటి నేరంలో పాలుపంచుకోకపోయినా, మీరు అమాయకుడైనా, ఈ మోసగాళ్ల బెదిరింపులకు భయపడి డబ్బులు పంపితే, మీరు మోసపోతారన్నారు. ఒక్కసారి డబ్బులు పంపిన తర్వాత వాటిని తిరిగి పొందడం చాలా కష్టమవుతుందని హెచ్చరించారు.

సాగు నీటి కోసం గళమెత్తారు..!

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను రాయలసీమ సాగుభూములకు వదలాలని రైతులు గళమెత్తారు. హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సిలకు, పోతిరెడ్డిపాడు నుంచి నీటిని విడుదల చేసి పంటలను కాపాడమని ప్రభుత్వానికి లేఖ పంపినా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ జలమండలి ముందు ధర్నా చేపట్టారు. ప్రకృతి కనికరించి తుంగభద్ర శ్రీశైలం ప్రాజెక్టులకు జూన్ నెలలోనే వరదలు వచ్చినా తుంగభద్ర డ్యామ్ నుండి ఎల్ఎల్‌సి, హెచ్ఎల్‌సి ఆయకట్టుకు లేదా శ్రీశైలం రిజర్వాయర్ వెనక జలాల నుండి రాయలసీమ ప్రాజెక్టులకు నీళ్ళు విడుదల చేయకుండా రాయలసీమ పట్ల వివక్షతతో పాలకులు వ్యవహరించడం విడనాడాలన్నారు. ఈ సంవత్సరం మే నెలలోనే వర్షాలు రావడంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలో లక్షలాది ఎకరాలలో రైతులు పంటలు సాగు చేశారు. అయితే తీవ్ర వర్షాభావాల వల్ల వేసిన పైర్లు ఎండిపోతున్న నేపథ్యంలో తుంగభద్ర డ్యాం గేట్లను తక్షణమే మార్చాలని గత సంవత్సరమే సాగునీటి రంగ నిపుణులు ప్రభుత్వానికి నివేదించినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. తుంగభద్ర డ్యామ్ లో 80 టీఎంసీలకు అదనంగా వచ్చే నీటినంతా దిగువకు నదిలోకి విడుదల చేయవలసిన పరిస్థితి నేడు ఏర్పడింది. తుంగభద్ర డ్యామ్ లోకి వచ్చిన నీటిని నదిలోకి విడుదల చేయడానికి సిద్ధమైన పాలకులు ఎల్ఎల్‌సి ఆయికట్టు హెచ్ఎల్‌సి ఆయకట్టుకు నీరు విడుదల పట్ల నిర్లక్ష్యంగా చూపడంపై ధర్నాలో నాయకులు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం రిజర్వాయర్లో 854 అడుగుల నీరు చేరినప్పటికీ పోతిరెడ్డిపాడు నుండి తెలుగుగంగ, ఎస్ఆర్‌బిసికి, కేసి కెనాల్ కు నీటిని విడుదల చేయకుండా, వేసిన పంటలు ఎండుతుంటే వాటిని కాపాడకుండా ఎందుకు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. శ్రీశైలం రిజర్వాయర్‌లో వరద ఉన్న 30 రోజుల్లో నీటిని రాయలసీమ ప్రాజెక్టులకు తరలించకపోతే కృష్ణా జలాలంతా సముద్రం పాలవుతున్న విషయం అందరికీ తెలిసిందే అయినా, పాలకులు కృష్ణా జలాలు సముద్రంపాలు చేయడానికైనా ఇష్టపడుతున్నారన్నారు.

డిగ్రీ ప్రవేశాలకు ఎదురుచూపులు

ఇప్పటికే విద్యా సంవత్సరం పునఃప్రారంభమైంది. ఈ నెల 12 నుంచి పాఠశాలలు తెరిచారు. ఇంటర్ తరగతులు కూడా ఈ నెల 1 నుంచే జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో డిగ్రీ అడ్మిషన్లపై ప్రభుత్వం నేటికీ స్పష్టత ఇవ్వలేదు. దీంతో వేలాది మంది విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు. జిల్లాలో రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో 89 డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వాటి పరిధిలో 10,600 సీట్లు ఉన్నాయి. క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలోని మూడు డిగ్రీ కాలేజీల్లో 8,300 సీట్లు ఉన్నాయి. డిగ్రీ విద్యను నిర్లక్ష్యం చేయడం వెనుక ప్రయివేటు, కార్పొరేట్ ఇంజినీరింగ్ కాలేజీల మనుగడ కోసమే అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల పరిస్థితి ఇలా ఉంటే ప్రయివేటు కళాశాలలు మాత్రం సీట్లు భర్తీ చేసుకునే పనిలో పడ్డారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు ప్రయివేటు డిగ్రీ కళాశాలలో ఇప్పటికే విద్యార్థులను కళాశాలల్లో చేర్చుకుంటున్నారు. ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ లేక పోవడంతో విద్యార్థులు విద్యా సంవత్సరాన్ని కొంత భాగం కోల్పోయే ప్రమాదం ఉంది. చదువులకు దూరంగా ఉండటం వలన చెడు వ్యసనాలకు గురయ్యే ప్రమాదం ఉందంటూ తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వేగంగా స్మార్ట్ మీటర్ల ఏర్పాటు

ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా 12.24 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఈ సర్వీసులన్నీ త్వరలో స్మార్ట్ మీటర్ల కిందకు రాబోతున్నాయి. స్మార్ట్ మీటర్లను అందించే వెసులు బాటును ఆదాని గ్రూప్ సంస్థకు ఇచ్చింది. విడతల వారీగా జిల్లాలో స్మార్ట్ మీటర్లను అమలు చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. మొదటి విడతగా ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయగా రెండో విడతలో వ్యాపార సముదాయాలకు, పరిశ్రమలకు, వ్యవసాయ బోర్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించే ప్రక్రియను ప్రారంభించారు. ఇప్పటి వరకూ లక్షకు పైగా స్మార్ట్ మీటర్లను బిగించారు. ఆ తరువాత మూడో విడతగా గృహాలకు ఈ స్మార్ట్ మీటర్లను పెట్టనున్నారు. ప్రస్తుతానికి స్మార్ట్ మీటర్లకు పోస్ట్‌పెయిడ్ విధానంలోనే బిల్లులు వసూలు చేస్తున్నారు. పలువురికి స్మార్ట్ మీటర్లు పెట్టిన తరువాత విద్యుత్ బిల్లులు అధికంగా వస్తున్నాయి. దీంతో వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో స్మార్ట్ మీటరకు ప్రీపెయిడ్ విధానాన్ని అమలు చేయనున్నారు. నిత్యం వాడే సెల్ ఫోన్ లాగే స్మార్ట్ మీటర్లకు ముందుగానే రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. రీఛార్జ్ చేసుకోవడం మరిచిపోతే కరెంట్ దానికదే కట్ అయిపోతుంది. మళ్లీ రీఛార్జ్ చేసుకుంటేనే కరెంట్ వస్తుంది. ఈ తతంగాన్ని గ్రామీణ ప్రాంతాల్లో చేసుకోలేరనే వాదనలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి.





గూడెం వాసులతో రాష్ట్ర మంత్రి టిజి భరత్ , జెసి డాక్టర్ బి.నవ్య

గూడెం కొట్టాల వాసులకు పట్టాలు ఇస్తాం

జెసితోపాటు గూడెం కొట్టాలను సందర్శించిన మంత్రి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలోని అశోక్ నగర్ పంప్ హౌస్ ఎదురుగా ఉన్న గూడెం కొట్టాలను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్ సందర్శించారు. గూడెం కొట్టాల ప్రజలతో మాట్లాడి పట్టాలు ఇచ్చే విషయంపై చర్చించారు. అనంతరం మంత్రి టిజి భరత్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సమయంలో ఇక్కడ పర్యటించిన సమయంలో గూడెం కొట్టాల ప్రజలకు నివాసం ఉంటున్న చోటే పట్టాలు కావాలని అడిగారన్నారు. వెంటనే స్పందించిన నారా లోకేష్ తమ ప్రభుత్వం ఏర్పడ్డాక వీరికి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో వారికి పట్టాలు ఇచ్చే విషయంపై రెవెన్యూ శాఖ అధికారులతో చర్చించినట్లు మంత్రి టిజి భరత్ చెప్పారు. మొత్తం 155 మందికి త్వరలోనే పట్టాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా వీరు కోరుకుంటున్న పట్టాలను తమ ప్రభుత్వం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐదేళ్లలో ఇల్లులేని వారు ఉండకూడదనే లక్ష్యంతో తాము పనిచేస్తున్నట్లు చెప్పారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పరస్పర సహకారంతో ముందుకు సాగుదాం

డిఎఫ్‌సిఎస్ చైర్మన్ బిఎస్ నవీన్ కుమార్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పరస్పర సహకారంతో ముందుకు సాగుదామని డిఎఫ్‌సిఎస్ చైర్మన్ బిఎస్.నవీన్ కుమార్ అన్నారు. కర్నూలు బంగారుపేటలోని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ కార్యాలయంలో అంతర్జాతీయ సహకార సంఘ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. డిఎఫ్‌సిఎస్ చైర్మన్ బిఎస్ నవీన్ కుమార్ అధ్యక్షత వహించారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ వివిఆర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నవీన్ కుమార్ మాట్లాడుతూ, బహుజన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పరస్పర సహకారంతో ప్రతి మత్స్యకారుడు ఆర్థిక స్వావలంబనతో ఎదగాలని, సిఎం నారా చంద్రబాబు నాయుడు దార్శనికత కింద అందరం భాగస్వాములు కావాలన్నారు. వివిఆర్ బాబు మాట్లాడుతూ, మత్స్యకారుల సమస్యలు పరిష్కరించడంలో భాగస్వామ్యం అవడం సంతృప్తినిస్తుందని, వారు నిర్భయంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గంగగౌరి మహిళా మత్స్య సహకార సంఘానికి కొత్త సభ్యులను చేర్చుతూ పత్రాన్ని ఇరువురు అందించారు. ఈ వేడుకలో ఎడి సంధ్యారాణి, ఎంపిడిఒ స్వర్ణలత, మల్లికార్జున, మహిళా నేతలు మనమ్మ, మణెమ్మ, సుజాత, పెద్ద సంఖ్యలో మహిళా మత్స్యకారులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె జయప్రదానికి ప్రదర్శన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఈనెల 9న దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు కర్నూలు న్యూ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య సర్కిల్ నుండి బళ్లారి చౌరస్తా వరకు కార్మిక ప్రచార ర్యాలీ నిర్వహించారు. సిఐటియు నగర నాయకులు కె.సుధాకరప్ప అధ్యక్షత వహించారు. ప్రచార ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు న్యూ సిటీ కార్యదర్శి సిహెచ్.సాయి బాబా, నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు, టి.రాముడులు ప్రదర్శననుద్దేశించి మాట్లాడారు. కేంద్రరాష్ట్ర,ప్రభుత్వాలు తీసుకువచ్చిన ఉద్యోగ కార్మిక కర్షక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. పని భద్రత కల్పించాలని ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేయకూడదని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను స్కీమ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలన్నారు. ఆటో, హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు మార్చే విధానాన్ని ఉపసంహ రించ ఃకోవాలని, ఈనెల9న దేశవ్యాప్త సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు పిలుపు నిచ్చా యన్నారు. ఈ సమ్మెలో కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. 9న ఉదయం 10 గంటలకు కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయం నుండి మహా కార్మిక ప్రదర్శన బయలుదేరి కలెక్టర్ కార్యాలయం చేరుకొని సభ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర నాయకులు జి ఏసు , ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్, హమాలి యూనియన్ నాయకులు కృష్ణమూర్తి, చెన్నయ్య, విజయుడు, శంకర్ శ్రీరాములు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సుందరయ్య సర్కిల్‌నుంచి ప్రదర్శన నిర్వహిస్తున్న న్యూటౌన్ సిఐటియు నాయకులు

మార్కెట్ యార్డ్ కార్యదర్శికి సిఐటియు సమ్మె నోటీసు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : కార్మికుల హక్కుల కోసం ఈనెల 9న సమ్మె చేస్తున్నామని తెలుపుతూ కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యదర్శి ఆర్ జయలక్ష్మికి సిఐటియు నాయకులు శనివారం సమ్మెనోటీసు ఇచ్చారు. కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రజలపై వేస్తున్న పన్నులు,ధరల బారాలు తగ్గించాలని ఈరోల 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న అన్ని కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయని తెలిపారు. సిఐటియు నాయకులు మార్కెట్ యార్డు యూనియన్ గౌరవ అధ్యక్షుడు టి. రాముడు, సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్. సాయిబాబా. లారీ హమాలి యూని యన్ అధ్యక్షులు ఎం. వెంకటేశ్వర్లు. కేశవులు ,నాగన్న, కోత హమాలి యూని యన్ నాయకులు వెంకటేశ్వర్లు, పూల పట్టుబడి హమాలీయుని నాయ కులు మద్దిలేటి ,మిన్నల, ఉల్లి పట్టుబడి హమాలి యూని యన్ నాయకులు గౌస్ పీరా, మౌలాలి మహిళా చాటా హ మాలి నాయకులు తది తరులతో కలిసిసమ్మె నోటీసును కార్యదర్శికి సమర్పించారు. నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న హ క్కులన్నీ హరించి వేసే విధంగా కార్మికులను యజమానుల దగ్గర బానిసలుగా మార్చే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకు వస్తున్నారని, లేబర్ కోడ్‌లు అమలయితే కార్మికులకు ఉన్న హక్కులు పోతాయని అన్నారు. లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్మికుని పై ఉందని అన్నారు. హమాలీ కార్మికులకు సమగ్రమైన చట్టం తీసుకురావాలని, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు హమాలీ కార్మికులు పాల్గొన్నారు.



మార్కెట్ యార్డు కార్యదర్శికి సమ్మెనోటీసు ఇస్తున్న సిఐటియు నాయకులు

సి బెళగల్‌లో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు

ప్రజాశక్తి-సి బెళగల్

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శనివారం ఎరువుల మందుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అధికారులు పవన్ కుమార్, విశ్వనాథ్ , మండల ఎఒ మల్లేష్ కుమార్ లు మురళి సాయి దుకాణంలో 70 సంచుల యూరియా, 87 సంచుల 20-20-0-13 లు అధిక స్టాకు నిల్వ చేసుకోవడం సొమ్ములు చేసుకోవడానికేనని తెలిసి సీజ్ చేశారు. నాగసాయిలో 45 సంచుల యూరియా, 20-20-0-13 లు స్టాకు గడువు పూర్తి అయ్యిందని సీజ్ చేశారు. మొత్తానికి వాటి విలువ రూ.1,02,387 అధికారులు మీడియాలో పేర్కొన్నారు. అంతేకాకుండా స్టాకు ఉన్నప్పటికీ లేదని చెప్పి రైతులను పక్కదారి మళ్లించి అధిక ధరలకు అమ్ముకొని సొమ్ములు చేసుకోవడానికి ప్రయత్నం చేస్తే ఇలా చర్యలకు గురి అవ్వక తప్పదన్నారు.



తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు



-పేదలకు దోమతెరలు, మస్కిటో కాయిల్స్ పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

దోమ కాటుకెవరూ గురి కాకూడదు

-పేదలకు దోమతెరలు, మస్కిటో కాయిల్స్ పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రాణాంతక వ్యాధులను కలుగజేసే దోమకాటుకు ఎవరూ గురికాకుండా ప్రతి ఒక్కరు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూలు గాయత్రి ఎస్టేట్లోని శ్రీ గురుదత్త పాలిక్లినిక్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దోమకాటుకు గురికాకుండా పేదలకు దోమతెరలను, మస్కిటో కాయిల్స్ ను ఆయన పంపిణీ చేశారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో దోమల ఉధృతి అధికంగా ఉంటుందని చెప్పారు. మురుగునీరు, మంచినీటి లో ఉండే దోమల వల్ల వివిధ రకాల వ్యాధులు వస్తాయని తెలిపారు. ముఖ్యంగా దోమ కాటు వల్ల జపనీస్ ఎన్ కపలైటిస్, ఎల్లో ఫీవర్, జికా వైరస్, బోదకాలు వంటి వ్యాధులు వస్తాయని తెలిపారు. ముఖ్యంగా బకెట్లలో, గచ్చుల్లో ,టైర్లలో ,పూల కుండీలలో ,చెరువుల్లో నిలిచిన నీటిలో ఉన్న దోమల వల్ల డెంగ్యూ లాంటి ప్రాణాంతక వ్యాధి వస్తుందని చెప్పారు. డెంగ్యూ వ్యాధిలో జలుబు, దగ్గు, ఒళ్ళు నొప్పులుతో పాటు రక్తంలో ప్లేట్లెట్స్ తగ్గి వ్యాధి తీవ్రత అధికమైతే కోమా లోకి పోయి చనిపోయే అవకాశం ఉందని ఆయన వివరించారు. మురికి నీటిలో నివసించే దోమల వల్ల పాల్స్ ఫారం మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఈ వ్యాధి మెదడుకు పాకి మనిషి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని చెప్పారు. చూడడానికి దోమ చిన్న కీటకమైనప్పటికీ దాని కాటుకు గురైతే ఎంతటి వారైనా ప్రాణాంతక వ్యాధులకు గురి అయ్యే అవకాశం ఉందని చెప్పారు. ప్రపంచాన్ని జయించిన అలెగ్జాండర్ కూడా చివరకు భారతదేశానికి వచ్చాక దోమకాటుతో మృతి చెందిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. వర్షాకాలంలో దోమకాటుకు గురి కాకూడదని ఉద్దేశంతోనే పేదలకు తన వంతుగా దోమతెరలు మస్కిటో కాయిల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు.

ఎల్ పేటలో టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో డోర్ టు డోర్ ఎల్ పేట గ్రామంలో నిర్వహించారు. శనివారం కర్నూలు మండలం ఎల్‌పేటలో ఇంటింటికి తిరికి ప్రచారం చేశారు. కర్నూల్ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో 36,37,38 వార్డు మునిసిపాలిటీ అబ్జర్వేర్స్, శ్రీరాములు, గౌస్ న్నీసా బూత్ ఇన్చార్జిలు విజయ్ కుమార్, ఓబులేష్ గ్రామ ప్రజలు చిన్న హనుమన్న, కృష్ణుడు, మదన గోపాల్ ,హరి, శివ,కృష్ణ ,హనుమంతు, చిన్న శివ,శ్రీకాంత్, రామ్ మద్దిలేటి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

ఇన్‌ఛార్జీగా వీరభద్ర గౌడ్ తొలగింపు

- టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

ప్రజాశక్తి-ఆలూరు

టిడిపి ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బాధ్యతల నుంచి బి.వీరభద్రగౌడ్‌ను తొలగించినట్లు టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి ప్రకటించారు. శనివారం ఆలూరులో టిడిపి విస్తృత స్థాయి సమావేశం మండల కన్వీనర్ అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో తిక్కారెడ్డికి అధిష్టానం నుంచి ఫోన్ వచ్చింది. ఎమ్మెల్సీ బిటి.నాయుడుతో అధిష్టానం ప్రకటించిన విషయాన్ని చర్చించుకుని సమావేశంలో వీరభద్ర గౌడ్‌ను తొలగిస్తున్నట్లు ప్రకటించారు. అంతకుముందు సమావేశంలో 'తిక్కారెడ్డి డౌన్ డౌన్.. ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్ లేకుండా సమావేశాలు ఎలా నిర్వహిస్తారు' అంటూ గౌడు గ్రూపు నినాదాలు చేశారు. గౌడ్ గ్రూపునకు సర్ది చెప్పి సమావేశాన్ని కొనసాగించారు. అనంతరం తిక్కారెడ్డి, ఎమ్మెల్సీ బిటి.నాయుడు, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆర్‌టిసి ఛైర్మన్ పూల నాగరాజు మాట్లాడారు. నియోజకవర్గంలో తమ పనులు జరగడం లేదని, ఇన్‌ఛార్జీ దూరం పెట్టారని నాయకులు, కార్యకర్తలు అధిష్టానం దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. నియోజకవర్గంలో గ్రూపు విభేదాలను తొలగించడమే కాకుండా కార్యకర్తలను సమన్వయం చేసేందుకు అధిష్టానం త్రీ సభ్య కమిటీని నియమించిందన్నారు. సమావేశంలో ఆర్‌టిసి ఛైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతుండగానే అధిష్టానం నుంచి తిక్కారెడ్డికి ఫోన్ రాగా ఆలూరు ఇన్‌ఛార్జీ వీరభద్రగౌడ్‌ను తొలగిస్తున్నట్లు ప్రకటించారు. కొత్త ఇన్‌ఛార్జీని ప్రకటించే వరకు త్రీ సభ్య కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. నాయకులు సి.నారాయణరెడ్డి, జయరామ్, మనేకుర్తి రాజశేఖర్, రామ్ నాథ్ యాదవ్, బెంగళూరు కిషోర్, సులక్షణ రెడ్డి పాల్గొన్నారు.

నిండుకుండలా తుంగభద్ర నది


మంత్రాలయం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న నది

ప్రజాశక్తి - మంత్రాలయం

తుంగభద్ర జలాశయం జలకళ సంతరించుకుంది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర రైతులకు జీవనాడి తుంగభద్ర నది నిండుకుండలా ప్రవహిస్తోంది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు హోస్పేట్ డ్యాంలో నీటి మట్టం పెరగడంతో దిగువకు విడుదల చేశారు. జలాశయానికి వరద ప్రవాహం పెరగడంతో భారీస్థాయిలో నీటిని అధికారులు దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం జలాశయంలో 77.31 టిఎంసిల నీటి నిల్వ ఉండగా జలాశయానికి 93 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోంది. అదే స్థాయిలో సుమారు 62 వేల క్యూసెక్కుల నీటిని 2.5 అడుగుల మేర 21 గేట్ల ద్వారా నదిలోకి విడుదల చేశారు. శనివారం నదికి భారీగా నీరు వచ్చి చేరుతుండగా దానికి వర్షపు నీళ్లు తోడై నది నిండుకుండలా ప్రవహిస్తోంది. మంత్రాలయంలోని గంగమ్మ గుడి వరకు నీరు చేరింది. ముందు జాగ్రత్త చర్యగా రైతులందరూ వ్యవసాయ విద్యుత్ మోటార్లను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. జలాశయానికి వచ్చే నీటి ప్రవాహాన్ని బట్టి నదికి నీటి విడుదల ప్రమాణాన్ని పెంచే అవకాశం ఉన్నట్లు సమాచారం. నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు ఆదేశాల మేరకు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు, ఎస్ఐ శివాంజల్ నదీతీరంలో ఉన్న గ్రామాల ప్రజలు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని మైకుల ద్వారా అప్రమత్తం చేస్తున్నారు.

కౌతాళం : తుంగభద్ర నదికి జిల్లాలో ముఖద్వారమైన కౌతాళం మండలం మేళిగనూర్ గ్రామం వద్ద వరద నీటితో పరుగులు తొక్కుతోంది. నదీతీర గ్రామాలైన నదీచాగి, కుమ్మాలనూర్, కుమ్మాలనూరు క్యాంపు, మురళి, గుడి కంబాలి, వల్లూరు గ్రామాల మీదుగా మంత్రాలయం వైపు వరద నీరు పరుగులు తీస్తోంది. నదీతీర గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. పశువుల కాపరులు, రైతులు, ప్రజలు నది అవతల వైపునకు వెళ్లడానికి ప్రయత్నించ రాదని అధికారులు పేర్కొన్నారు.


కౌతాళం : ఉధృతంగా ప్రవహిస్తున్న తుంగభద్ర నది

కునుకు కరువు..!

- తీరని జింకల బెడద...
- గుంపులుగా పొలాలపై దాడి
- జింకలు ఆహారంగా పంటలు
- కలగానే జింకల పార్కు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఆదోని డివిజన్‌లోని కొన్ని గ్రామాల్లో జింకలు రైతులకు కునుకు లేకుండా చేస్తున్నాయి. ఒక్కసారిగా గుంపులుగా వచ్చి పత్తి, వేరుశనగ, వరి, కంది, ఆముదం వంటి పంటలపై దాడి చేసి నాశనం చేస్తున్నాయి. ఒకసారి ఒక మంద పొలాల మీదికి వచ్చిందంటే పంట ధ్వంసమైనట్లే... పంటలను తిని, పీకేసి చేతికి అందకుండా చేస్తున్నాయి. ఆదోని డివిజన్‌లోని ఆదోని, ఆలూరు, ఆస్పరి, చిప్పగిరి, హాలహర్వి, హోళగుంద మండలాలతోపాటు కర్నూలు జిల్లా అంతటా రైతులకు జింకల బెడద తీవ్రమైంది. చాగి, నారాయణపురం, ఢణాపురం, పెద్దహరివాణం, పెద్దతుంబలం, సులువాయి తదితర గ్రామాల్లోనూ అదే పరిస్థితి.

జింకలకు ఆహారంగా పంటలు

ఒకప్పుడు పదుల సంఖ్యలో ఉన్న కృష్ణ జింకలు ఇప్పుడు వేలాదిగా పెరిగిపోయాయి. గ్రామ శివారులో గొర్రెల మందలను తలపించేలా తిరుగుతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎక్కడ చూసినా గుంపులుగా సంచరిస్తున్నాయి. మందల్లా వచ్చి పత్తి, కంది, ఆముదం వంటి పంటలను మొక్క దశలోనే తినేస్తున్నాయి. పంట వేసినప్పటి నుంచి కోత కోసే వరకు పొలాల వద్ద రేయింబవళ్లు కాపలా ఉండాల్సి వస్తోందని రైతులు వాపోయారు.

పట్టించుకోని అధికారులు, ప్రభుత్వాలు

గత కొన్నేళ్ల నుంచి ఖరీఫ్, రబీ సీజన్‌లో వ్యవసాయ పంటలను జింకలు తిని సర్వనాశనం చేస్తున్నా అధికారులు, ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. రైతులు లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ ప్రాంతంలో సరైన వర్షాలు లేక కరువు, కాటకాలతో సతమతమవుతున్న రైతులకు జింకల సమస్య మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా ఉంది. రైతులు కొర్రలు, సజ్జలు తదితర ధాన్యం పంటలు వేయలేని పరిస్థితి నెలకొంది. మొలక దశలోనే ఈ చిరుధాన్యాలను తినేస్తున్నాయి. ప్రస్తుతం పత్తి తదితర పంటలను వేసినప్పటికీ ఈ పంటను కాపాడుకోవడానికి రాత్రి, పగలు రైతులు పొలాల్లోనే ఉండాల్సిన పరిస్థితి ఉంది. ఖరీఫ్‌లో ఐదు నెలలు, రబీలో నాలుగు నెలలు పంటలను జింకల నుంచి కాపాడుకోవడం కత్తి మీద సాములా తయారైంది. అడవి


పొలాల్లో గుంపులుగా ఉన్న జింకలు

జంతువుల నుంచి, జింకల బారి నుంచి పంటలను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. గతంలో చెప్పిన ప్రకారం తక్షణమే జింకల పార్కు ఏర్పాటు చేసి జింకలను పంట పొలాల నుంచి తరలించి రైతులకు న్యాయం చేయాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

గత టిడిపి హయాంలో జింకల పార్కు ఏర్పాటుకు కృషి

2014లో కర్నూలులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జింకల పార్కు ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. తర్వాత ఏడాది ఆలూరు నియోజకవర్గం హోళగుంద మండలం దేవరగట్టు ప్రాంతంలో జింకల పార్కు ఏర్పాటుకు 250 ఎకరాల భూమిని సర్వే చేశారు. దీని కోసం గతంలో రూ.53.26 కోట్లతో ప్రతిపాదనలు చేశారు. అటవీశాఖ అధికారులు తుంగభద్ర రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలోని 35, 36, 37 బీట్ కంపార్ట్‌మెంట్‌లో 12 అడుగుల ఎత్తులో కంచె వేయాలని నిర్ణయించారు. దీని కోసం రూ.29.65 కోట్లు ఖర్చవుతుందని అంచనా కూడా వేశారు. అలా కాకుండా పార్కు ఏర్పాటు చేస్తే రూ.14.72 కోట్లు అవుతుందని, ఐదేళ్లపాటు జింకల నిర్వహణకు రూ.29.65 కోట్లు ఖర్చవుతుందని ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం జింకల పార్కుపై దృష్టి సారించలేదు. అప్పటి కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ కూడా పార్కు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ కూడా ఆచరణకు నోచుకోలేదు. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడంతో ఇప్పుడైనా జింకల పార్కు ఏర్పాటు చేస్తారా..? అని రైతులు వేచి చూస్తున్నారు.

ప్రభుత్వం చొరవ చూపాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు

జింకల పార్కు ఏర్పాటు చేసి పంటలను కాపాడాలి. ఆదోని డివిజన్‌లో అధికంగా జింకలు గుంపులు గుంపులుగా ఉన్నాయి. ఒక్కసారి పొలంలో పడితే పంటంతా నాశనమే. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జింకలను పట్టుకుని శ్రీశైలం అడవుల్లో వదిలింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జింకల పార్కును ఏర్పాటు చేసి జింకల నుంచి పంటలను రక్షించాలి. గత 2014 ప్రభుత్వ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.

జింకల బారి నుంచి పంటలను కాపాడాలి

- రంగస్వామి, రైతు పెద్దహరివాణం

నాకున్న నాలుగు ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశాను. గుంపులు గుంపులుగా కృష్ణ జింకలు వచ్చి పంటలను మొలక దశలోనే తినేస్తున్నాయి. పంటలను తొక్కేస్తున్నాయి. పెట్టిన పెట్టుబడి అంతా మట్టిపాలవుతోంది. విత్తనం వేసినప్పటి నుంచి కాపు వచ్చేంత వరకు రాత్రి, పగలు కాపలా కాస్తున్నాం.


సిఐటియు ఆధ్వర్యంలో సమావేశమైన భవన నిర్మాణ కార్మికులు

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి : సిఐటియు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని సిఐటియు పట్టణ అధ్యక్షులు పి.గోవిందు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఖాజా పాషా, జిల్లా నాయకులు మహ్మద్ మూస డిమాండ్ చేశారు. శనివారం ఎమ్మిగనూరులోని పార్కులో భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో వెల్ఫేర్ బోర్డును రూ.1500 కోట్లతో ఏర్పాటు చేశారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వ లేబర్ కార్డులను, కేంద్ర ప్రభుత్వ ఈ–శ్రమ్ కార్డులను మంజూరు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెకు భవన నిర్మాణ కార్మిక సంఘం మద్దతు తెలియజేస్తుందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 12న జరిగే సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. మహ్మద్ హుస్సేన్, అబ్దుల్ రెహ్మాన్, విజయ భాస్కర్, బందే నవాజ్, ఖాజా హుస్సేన్, ఇస్మాయిల్, నాగరాజు, మౌలాలి, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

'సర్వశిక్ష' కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

- 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

సర్వశిక్ష అభియాన్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని సిఐటియు తాలూకా కార్యదర్శి బి.రాముడు, ఎస్ఎస్ఎ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈ.రంగన్న గౌడ్ కోరారు. ఈనెల 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో సర్వ శిక్ష అభియాన్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సర్వశిక్ష అభియాన్‌లో కీలకపాత్ర వహిస్తూ పనిచేస్తున్న కార్మికుల వేతనాలు కేవలం రూ.17 వేలు మాత్రమే ఇస్తున్నట్లు తెలిపారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రూ.26 వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, మెడికల్ లీవ్‌లు, వారసత్వ హక్కు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం దేశవ్యాప్త సమ్మె ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. నాగరాజు, విజయ్, శ్యామ్, జయన్న, జయరాముడు, ఖాద్రీ, రాజు, శ్యామల, జ్యోతి, అనురాధ, శోభ, రాణి, రమీజా, వసుంధర, రామేశ్వరి పాల్గొన్నారు.


దేశవ్యాప్త సమ్మె సంచికను ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్మిక చట్టాల నిర్వీర్యం తగదు

- సిఐటియు నాయకులు లక్ష్మణ్

ప్రజాశక్తి - ఆదోని

పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ప్రభుత్వాలు నిర్వీర్యం చేయడం తగదని, ఈ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని సిఐటియు నాయకులు లక్ష్మణ్ కోరారు. శనివారం ఆదోనిలోని కార్మికులతో సిఐటియు నాయకులు వెంకటేశులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ట్రాన్స్‌పోర్ట్ హమాలీ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర చట్టం తీసుకురావాలని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూ పని గంటలు పెంచడం దుర్మార్గమని విమర్శించారు. సమ్మెలో ప్రతి కార్మికుడూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.


ఆదోనిలో మాట్లాడుతున్న లక్ష్మణ్


ఎమ్మెల్యే బీవీతో ఉన్న మాధవరావు దేశాయ్

టిడిపిలో వీడిన దూరం

- టిడిపి కార్యక్రమాలకు హాజరైన మాధవరావు దేశాయ్

ప్రజాశక్తి - నందవరం

నందవరం టిడిపిలో కొంతకాలంగా ఉన్న దూరం వీడింది. ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వరరెడ్డి రెండోరోజూ గ్రామంలో చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు'కు సీనియర్ నాయకులు మాధవరావు దేశాయ్ హాజరయ్యారు. ఆయన పార్టీకి గత కొంతకాలంగా దూరంగా ఉంటున్నారు. ఆయన దూరంగా ఉండడంతో గ్రామంలో పార్టీ శ్రేణులు కొంతమంది డీలాపడినట్లు రాజకీయ విశ్లేషకులు చర్చించుకున్నారు. టిడిపి నాయకులు మాధవరావు దేశాయ్‌తో మంతనాలు జరిపి కార్యక్రమానికి రావాల్సిందిగా సూచించినట్లు సమాచారం. శనివారం ఎమ్మెల్యే పిలుపుమేరకు పార్టీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన రాకతో గ్రామంలో టిడిపి శ్రేణుల్లో ఆనందోత్సాహం నెలకొంది. అనంతరం ఎమ్మెల్యే, మాధవరావు దేశాయ్ నివాసానికి చేరుకొని మంతనాలు జరిపారు. ఆయన ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి సన్మానించారు.

ఫసల్ బీమా చేయించుకోవాలి

- ఎపిజిబి మేనేజర్ రామచంద్రుడు

ప్రజాశక్తి - చిప్పగిరి



నేమకల్లు ఎపిజిబిలో పంట రుణాలు పొందిన ప్రతి రైతూ ప్రధానమంత్రి ఫసల్ బీమాను తప్పనిసరిగా చేయించుకోవాలని బ్యాంకు మేనేజర్ కె.రామచంద్రుడు తెలిపారు. శనివారం ఎపిజిబి కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వాతావరణ పంటల బీమా (పిఎంఎఫ్‌బివై)ను సంబంధిత ఎపిజిబిలో అధికారులను సంప్రదించి పూర్తి వివరాలను కూడా తెలుసుకోవచ్చని తెలిపారు. ఫసల్ బీమా పొందేందుకు ఈనెల 15 వరకు గడువు ఉందన్నారు. రైతులు ఈ సమాచారం తెలుసుకొని బ్యాంకులో రుణాలు పొందిన వారంతా ఈ బీమాను చేయించుకోవాలని తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని 2016లో రైతుల కోసం ప్రారంభించారని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు, తెగుళ్లు, పంట వ్యాధులు తదితర వాటి వల్ల నష్టం కలిగితే పరిహారం పొందవచ్చని తెలిపారు. ఒక్కో పంటకు ఒక్కో రకంగా బీమా ఉంటుందన్నారు. పూర్తి వివరాలను బ్యాంకుకు వచ్చి తెలుసుకోవాలని రైతులను కోరారు.

నీటి కుంటలో పడి వృద్ధురాలు ఆత్మహత్య

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని పి.కోటకొండ గ్రామానికి చెందిన పాడే చెన్నమ్మ(80) ఈదుల దేవరబండ పెట్రోల్ బంకు వెనుక ఉన్న నీటి కుంటలో పడి శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతురాలికి గత కొన్ని నెలల నుంచి కడుపు నొప్పితో బాధ పడుతూ ఉండేవారు. జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని విచారించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయకపోవడంతో కేసు నమోదు చేయలేదని పోలీసులు తెలిపారు.

టిడిపితోనే సుపరిపాలన

- రాష్ట్ర మంత్రి టిజి.భరత్

- ఘనంగా 'సుపరిపాలనలో తొలగి అడుగు'


కోసిగిలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న మంత్రి భరత్


ఆస్పరిలో మాట్లాడుతున్న పూల నాగరాజు

ప్రజాశక్తి - కోసిగి

దేశం గర్వించదగ్గ సుపరిపాలన టిడిపితోనే సాధ్యమని రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి.భరత్, టిడిపి మంత్రాలయం ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని కోల్మన్ పేట గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు జ్ఞానేష్ అధ్యక్షతన 'సుపరిపాలనలో తొలిఅడుగు' నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా సర్పంచులను గెలిపించుకుంటామని తెలిపారు. సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధిని చూపించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చరిత్రను తిరగరాస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి పల్లెకూ తిరిగి చేసిన అభివృద్ధిని చూపించి, ప్రజల మన్ననలు పొందుతామన్నారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ చేసిన అభివృద్ధిని, చేయబోయే సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ, ఎల్ఎల్‌సి జిల్లా ఛైర్మన్ టిప్పు సుల్తాన్, రామకృష్ణా రెడ్డి, ముత్తు రెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, తోవి రామకృష్ణ, చింతలగేని నర్సారెడ్డి, వక్రాని వెంకటేష్, హోళగుంద కోసిగయ్య, నాడిగేని తాయన్న, జక్కనగేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆస్పరి : టిడిపి కార్యకర్తలు క్రమశిక్షణకు మారుపేరని, పార్టీలో విభేదాలు వీడి సమిష్టిగా ముందుకెళ్దామని ఆర్‌టిసి ఛైర్మన్ పూల నాగరాజు, ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ బొజ్జమ్మ తెలిపారు. శనివారం 'సుపరిపాలనలో తొలి అడుగు'లో భాగంగా ఆస్పరిలో మండల కన్వీనర్ పరమారెడ్డి అధ్యక్షతన స్థానిక మురళీ రెడ్డి కల్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ముందుగా పూల నాగరాజు, తిక్కారెడ్డి, ఎంపీ నాగరాజు, బొజ్జమ్మకు నాయకులు శాలువా, పూలమాల వేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆలూరు నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే వేదవతి ప్రాజెక్టు పూర్తి చేసుకోవాలని తెలిపారు. 30 ఏళ్లుగా ఆలూరులో టిడిపి ఎమ్మెల్యే గెలవలేక పోతున్నారంటే గ్రూపులుగా విడిపోవడం, నాయకుల లోపాల వల్లే అని చెప్పారు. ఆలూరులో టిడిపికి కంచుకోట అయినా గ్రూపు పోరు వల్ల గెలవలేక పోతున్నారని తెలిపారు. రాబోయే 2029 ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు మరింత కష్టపడి టిడిపి ఎమ్మెల్యేను గెలిపించుకునే దిశగా ముందుకు సాగుదామన్నారు. స్థానిక ఎన్నికల్లో టిడిపి గెలిచేలా పని చేయాలని సూచించారు. బొజ్జమ్మ మాట్లాడుతూ... ఆస్పరి మండలం జొహరాపురం గ్రామంలో తాగునీరు లేక వర్షపు ఒంద్రునీటినే తాగుతున్నారని, నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ నెల 11న ఆస్పరిలో కార్యకర్తలు, బూత్ లెవెల్ సమావేశం ఉంటుందని, గ్రామ, మండలంలో ఎవరికి, ఎలాంటి సమస్య ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

నందవరం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి తెలిపారు. శనివారం నందవరం గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు'ను చేపట్టారు. ముందుగా ఎస్సీ కాలనీని సందర్శించారు. కాలనీ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. ఆది ఆంధ్ర స్కూల్ ఆవరణలో కీర్తిశేషులు ఎన్‌టి.రామారావు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి కీర్తిశేషులు బీవీ.మోహన్ రెడ్డి చిత్రపటాలకు మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం పథకం రావడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పని చేస్తోందని తెలిపారు. వైసిపి హయాంలో వీధిలో రోడ్డు వ్యవస్థ దుర్భరంగా ఉండేదని, రూ.30 లక్షల వ్యయంతో వీధిలో రోడ్డు నిర్మాణాన్ని చేపట్టామని చెప్పారు. జల్ జీవన్ మిషన్ కింద ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించామని తెలిపారు. టిడిపి నాయకులు పుష్పావతి, మాధవరావు దేశాయ్, చిన్న రాముడు, ఖాసీం వలీ, ధర్మపురం గోపాల్, దేవల్ల లచ్చన్న, మార్కెట్ యార్డు ఛైర్మన్ మల్లయ్య, గిర్ని ఈసా, వడ్డే గోపాల్, సత్యరెడ్డి, రహిమాన్ బాష, రఫీక్, వడ్డే గేరి నరసింహులు, ప్రకాశం, అజయ్, చాకలి వెంకటేష్, తెలుగు ఈరన్న, చాకలి పంపయ్య పాల్గొన్నారు. **మంత్రాలయం** మండలం బూదూరు గ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' చేపట్టారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఇంటింటికీ వెళ్లి టిడిపి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అంతకుముందు గ్రామానికి చేరుకున్న ఆయనకు గ్రామాల నాయకులకు మంగళ వాయిద్యాలతో గజమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. తెలుగు రైతు జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, మాజీ జడ్‌పిటిసి ఆర్.లక్ష్మయ్య, మంచాల సొసైటీ సహకార సంఘం డైరెక్టర్ డిసి.తిమ్మప్ప, పట్టణ ఇన్‌ఛార్జీ బి.వరదరాజులు, చెట్నిహళ్లి గ్రామ నాయకులు చేపల నాగేష్, మాలపల్లి లక్ష్మన్న, చంద్ర, గోపాల్, లింగప్ప, సూగూరు భాస్కర రెడ్డి, రాజశేఖర్, నరసింహ, మోషేజు, అబ్రహాం, దాసు, శాంతిరాజు, ఈరన్న, లక్ష్మీకాంత్, రాముడు, మంగలి లక్ష్మీకాంత పాల్గొన్నారు.


నందవరంలో పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే, నాయకులు


మంత్రాలయంలో రాఘవేంద్రరెడ్డిని, నాయకులను సన్మానిస్తున్న స్థానిక నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

నివాస యోగ్యమైన స్థలాలు గుర్తించండి

- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ప్రజాశక్తి - ఆదోని

అర్హులైన ప్రతి కుటుంబానికీ ఇంటి స్థలం మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, నివాస యోగ్యమైన స్థలాలను గుర్తించాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్‌లోని తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు ఇంటి పట్టా కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎంతమంది అర్హులు ఉన్నారని ఆరా తీశారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలాన్ని అర్హులకు ఇంటి పట్టా రూపంలో మంజూరు చేయాలని ఆదేశించారు. అధికారులు న్యాయంగా, పారదర్శకంగా, అర్హతల ప్రమాణాలు పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డివిజన్‌లో ఇప్పటి వరకు మొత్తం 4,540 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును పూర్తి స్థాయిలో వెరిఫికేషన్ చేయాలని, అర్హత లేని దరఖాస్తులను తిరిగి పరిశీలించి సక్రమమైన రిపోర్ట్ రూపొందించాలని తెలిపారు. కార్యాలయపు పరిపాలన అధికారి కె.వసుంధర, మున్సిపల్ కమిషనర్ కె.కృష్ణ ఉన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - మంత్రాలయం


చెక్కులు పంపిణీ చేస్తున్న రఘునాథ్‌రెడ్డి

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మాజీ సర్పంచి ఎన్.రఘునాథ్ రెడ్డి పంపిణీ చేశారు. శనివారం మండలంలోని మాధవరం టిడిపి కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. మాధవరం గ్రామానికి చెందిన గాజుల వరలక్ష్మికి రూ.61,572, బొమ్మిశెట్టి నవితకు రూ.18,460, షేక్ రైసల్‌కు రూ.45,084, చెట్నిహళ్లి గ్రామానికి చెందిన కటిగా బడేసాబ్‌కు రూ.25,541 చెక్కులను అందజేశారు. టిడిపి నాయకులు చాపల నాగేష్ ఉన్నారు.

ఎస్ఐని కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి - చిప్పగిరి


ఎస్ఐని కలిసి నాయకులు

బదిలీల్లో భాగంగా చిప్పగిరి పోలీసు స్టేషన్‌కు వచ్చిన ఎస్ఐ ఎపి.శ్రీనివాసులును శనివారం బెల్డోన సొసైటీ మాజీ అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు వైకుంఠం నిరంజన్ ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు పాముల సన్నప్ప మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎస్ఐ శ్రీనివాసులు చిప్పగిరి మండలానికి వచ్చాక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేశారని తెలిపారు. ప్రజలు ప్రశాంత జీవనం సాగించేలా కృషి చేయడం అభినందనీయమని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగాలని తెలిపారు. పోలీసులు షబ్బీర్, ఖాదర్ వలీ, సుబ్రహ్మణ్యం, రామోజీ, శంకర్ పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో, అమరావతి
డబ్ల్యూపి.నెం.2306 ఆఫ్ 2025

విలేఖ:
ఎదురుగా:
కావేరి సీడ్ కంపెనీ లిమిటెడ్,
దాని డీజీఎం, హెచ్ఆర్ & అడ్మిన్
పి. మల్లా రెడ్డి, స/o పి. రాజి రెడ్డి
డోర్ నెం.513-బి, 5వ అంతస్తు, మినర్వా కాంప్లెక్స్,
ఎస్.డి. రోడ్,
సికింద్రాబాద్ - 500003
...పిటిషనర్

మరియు

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం
ప్రిన్సిపల్ సెక్రటరీ, వ్యవసాయ శాఖ,
సచివాలయం, అమరావతి, ఆంధ్రప్రదేశ్
2. అప్పిలేట్ అథారిటీ
(ఆంధ్రప్రదేశ్ కాటన్ సీడ్స్ (వితరణ, పంపిణీ, అమ్మకం మరియు అమ్మక ధర నిర్ణయం) చట్టం, 2007 ప్రకారం)
చైర్‌పర్సన్ ద్వారా ప్రతినిధ్యం వహించబడుతుంది,
మంగళగిరి, ఆంధ్రప్రదేశ్
3. జిల్లా స్థాయి కమిటీ,
చైర్మన్, కర్నూలు జిల్లా ద్వారా ప్రతినిధ్యం
వహించబడుతుంది, ఆంధ్రప్రదేశ్
4. కమిషనర్ మరియు వ్యవసాయ డైరెక్టర్,
వ్యవసాయ శాఖ, పాత మిర్చి యార్డ్, నల్లపాడు రోడ్,
చుట్టగుంట, గుంటూరు – 522004
5. సంయుక్త వ్యవసాయ సంచాలకుడు,
వ్యవసాయ శాఖ, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
6. R వెంకటరెడ్డి, S/o. ఈశ్వర రెడ్డి, వృత్తి: రైతు
7. R లక్ష్మిరెడ్డి, S/o. R సీతారామిరెడ్డి, వృత్తి: రైతు
8. K కృష్ణయ్య, S/o. K పెద్ద గిద్దయ్య, వృత్తి: రైతు
9. K గిద్దయ్య, S/o. K కృష్ణయ్య, వృత్తి: రైతు
10. K రాజమోహన్ రెడ్డి, S/o. K V రంగా రెడ్డి, వృత్తి: రైతు
11. K విజయసారధి రెడ్డి, S/o. K V రంగా రెడ్డి, వృత్తి: రైతు
12. K రాజనీకాంత్ రెడ్డి, S/o. K V రంగా రెడ్డి, వృత్తి: రైతు
13. K విష్ణువర్దన్ రెడ్డి, S/o. G విజయ్మోహన్ రెడ్డి, వృత్తి: రైతు
14. G విజయ్మోహన్ రెడ్డి, S/o. G శివరామి రెడ్డి, వృత్తి: రైతు
15. K బటన్న, S/o. నాగప్ప, వృత్తి: రైతు
16. K రామకిస్టమ్మ, W/o. K బటన్న, వృత్తి: రైతు
17. K వెంకటేష్, S/o. K బటన్న, వృత్తి: రైతు
18. V రవిప్రకాశ్ రెడ్డి, S/o. వెంకటరామి రెడ్డి, వృత్తి: రైతు
19. V శోభావతమ్మ, W/o. వెంకటరామి రెడ్డి, వృత్తి: రైతు
20. V శివకృష్ణ రెడ్డి, S/o. వెంకటరామి రెడ్డి, వృత్తి: రైతు
21. V కృష్ణ రెడ్డి, S/o. వెంకటరామి రెడ్డి, వృత్తి: రైతు
22. V వెంకటరామి రెడ్డి, S/o. V శంకర్ రెడ్డి, వృత్తి: రైతు
23. K C గిద్దయ్య, S/o. K గిద్దయ్య, వృత్తి: రైతు
24. K రాములమ్మ, W/o. K గిద్దయ్య, వృత్తి: రైతు
25. K హరికృష్ణ, S/o. K C గిద్దయ్య, వృత్తి: రైతు
26. K శివ మద్దిలేటి, S/o. పెద్ద మద్దిలేటి, వృత్తి: రైతు
27. R పెద్ద శేషి రెడ్డి, S/o. R శివ రెడ్డి, వృత్తి: రైతు
28. R సత్యనారాయణ రెడ్డి, S/o. R పెద్ద శేషి రెడ్డి, వృత్తి: రైతు
29. K శ్రీను, S/o. K వెంకటరాముడు, వృత్తి: రైతు
30. K వెంకటరాముడు, S/o. K గోవిందు, వృత్తి: రైతు
31. K పెద్ద లక్ష్మన్న, S/o. K వెంకటరాముడు, వృత్తి: రైతు
32. M హుస్సైన్, S/o. M మిన్నెల్ల, వృత్తి: రైతు
33. మహేష్, S/o. పెద్ద మిన్నెల్ల, వృత్తి: రైతు
34. T రారికృష్ణ, S/o. T మహేష్, వృత్తి: రైతు
35. M ధనమ్మ, W/o. M రంగన్న, వృత్తి: రైతు
36. K గోవిందమ్మ, W/o. K బొజ్జన్న, వృత్తి: రైతు
37. K బొజ్జన్న, S/o. K బొజ్జన్న, వృత్తి: రైతు
38. B కృష్ణ రెడ్డి, S/o. B దస్తగిరి రెడ్డి, వృత్తి: రైతు
39. B పెద్ద రెడ్డి, S/o. B దస్తగిరి రెడ్డి, వృత్తి: రైతు
40. M పెద్ద బిసన్న, S/o. చిన్న దామిడన్న, వృత్తి: రైతు
41. K లక్ష్మన్న, S/o. బొల్లన్న, వృత్తి: రైతు
42. K శివరాముడు, S/o. నీలప్ప, వృత్తి: రైతు
43. R కాసిరెడ్డి, S/o. R పెద్ద శేషి రెడ్డి, వృత్తి: రైతు
44. K చిన్న బిసన్న, S/o. పెద్ద దామిడన్న, వృత్తి: రైతు
45. T మద్దిలేటి, S/o. T కర్రె కేశన్న, వృత్తి: రైతు
46. T ఉసేని, S/o. T నడిపి మిన్నెల్ల, వృత్తి: రైతు
47. రామగోవిందు, S/o. వెంకటేశ్వర్లు, వృత్తి: రైతు
48. రోటికాటి కేశమ్మ, W/o. R ధాకన్న, వృత్తి: రైతు
49. రోటికాటి ధాకన్న, S/o. పెద్ద తిమ్మన్న, వృత్తి: రైతు
50. సోయా శివన్న, S/o. బోయ తిప్పన్న, వృత్తి: రైతు
51. బోయ తిప్పన్న, S/o. బోయ శివన్న, వృత్తి: రైతు
52. R లక్ష్మికాంత్ రెడ్డి, S/o. శివ రెడ్డి, వృత్తి: రైతు
53. బోయ లక్ష్మన్న, S/o. B శివన్న, వృత్తి: రైతు
54. పెరపోగు మరియమ్మ, W/o. సోమన్న, వృత్తి: రైతు
55. పెరపోగు సోమన్న, S/o. చిన్న మరెప్ప, వృత్తి: రైతు
56. Y వెంకటేశ్వర్ రెడ్డి, S/o. Y గోపాల్ రెడ్డి, వృత్తి: రైతు
57. Y కలావతమ్మ, W/o. Y వెంకటేశ్వర్ రెడ్డి, వృత్తి: రైతు
58. Y గోపాల్ రెడ్డి, S/o. Y సంజివ రెడ్డి, వృత్తి: రైతు
59. Y భాగ్యమ్మ, W/o. Y గోపాల్ రెడ్డి, వృత్తి: రైతు
60. Y రాఘవ రెడ్డి, S/o. మురళిమోహన్ రెడ్డి, వృత్తి: రైతు
61. మలిగపోగు రంగన్న, S/o. మడ్డెన్న, వృత్తి: రైతు
62. సోయా ఎస్.టి., S/o. ఆంజనేయులు, వృత్తి: రైతు
63. కురువా రాముడు, S/o. పెద్ద చిన్నయ్య, వృత్తి: రైతు
64. R విజయ శేఖర్ రెడ్డి, S/o. R రామిరెడ్డి, వృత్తి: రైతు
65. రోటికాటి శంకరమ్మ, W/o. పెద్ద మల్లకళ్ళు, వృత్తి: రైతు
66. మలిగపోగు మరియమ్మ, W/o. M పెద్దయ్య, వృత్తి: రైతు
67. R రాజశేఖర్ రెడ్డి, S/o. రాఘువేంద్ర రెడ్డి, వృత్తి: రైతు
68. R వెంకటేశ్వరమ్మ, W/o. రాఘువేంద్ర రెడ్డి, వృత్తి: రైతు
69. R రాఘువేంద్ర రెడ్డి, S/o. శివ రెడ్డి, వృత్తి: రైతు
70. కురువా నాగమ్మ, W/o. నారాయణ, వృత్తి: రైతు
71. కురువా నారాయణమ్మ, W/o. వెంకటేశ్వర్లు, వృత్తి: రైతు
72. K వెంకటేశ్వర్లు, S/o. K నారాయణ, వృత్తి: రైతు
73. కురువా బాలరాజు, S/o. K వెంకటేశ్వర్లు, వృత్తి: రైతు
74. B చిన్న రాముడు, S/o. కేశన్న, వృత్తి: రైతు
75. పెద్ద రాముడు, S/o. కేశన్న, వృత్తి: రైతు
76. సోయా లక్ష్మమ్మ, W/o. కేశన్న, వృత్తి: రైతు
77. M పెద్ద ఎల్లప్ప, S/o. సుంకన్న, వృత్తి: రైతు
78. M నారాయణ, S/o. రాముడు, వృత్తి: రైతు
79. M శ్రీరాములు, S/o. M రాముడు, వృత్తి: రైతు
80. మలిగపోగు కేశమ్మ, W/o. చిన్న గిద్దయ్య, వృత్తి: రైతు
81. R ఈరన్న, S/o. R ధాకన్న, వృత్తి: రైతు
82. K రామేశ్వరమ్మ, W/o. K గిద్దయ్య, వృత్తి: రైతు
83. M పెద్ద లక్ష్మన్న, S/o. హనుమంతు, వృత్తి: రైతు
84. M అయ్యమ్మ, W/o. M పెద్ద లక్ష్మన్న, వృత్తి: రైతు
85. P నడిపి సుంకన్న, S/o. దుబ్బ లక్ష్మన్న, వృత్తి: రైతు
86. P బుగ్గ రాముడు, S/o. P నడిపి సుంకన్న, వృత్తి: రైతు
87. P దశరథ, S/o. సుంకన్న, వృత్తి: రైతు
88. K సోమేశ్వరమ్మ, S/o. చిన్న రంగన్న, వృత్తి: రైతు
89. K దస్తగిరి, S/o. ఆసన్న, వృత్తి: రైతు
90. G గొకరి, S/o. పార్వతయ్య, వృత్తి: రైతు
91. K పార్వతయ్య, S/o. బుద్ధన్న, వృత్తి: రైతు
92. M K మౌలాలై, S/o. గొకరి, వృత్తి: రైతు
93. గొకరి, S/o. పకీరప్ప, వృత్తి: రైతు
94. R రామకృష్ణ రెడ్డి, S/o. వెంకటరామి రెడ్డి, వృత్తి: రైతు
95. R రవీంద్ర రెడ్డి, S/o. R రామకృష్ణ రెడ్డి, వృత్తి: రైతు
96. P సుంకన్న, S/o. పిల్ సుంకన్న, వృత్తి: రైతు
97. K వెంకటేశ్వర్లు, S/o. బాజారి, వృత్తి: రైతు
98. K వెంకటేశ్వరమ్మ, S/o. K వెంకటేశ్వర్లు, వృత్తి: రైతు
99. C రాముడు, S/o. కేశన్న, వృత్తి: రైతు.
100. C రాజు, S/o. C రాముడు, వృత్తి: రైతు.
101. జి. బాబు, S/o. బొజ్జన్న, వృత్తి: రైతు
102. ఎం. రాజు కుమార్, S/o. ఎం. పెద్ద లక్ష్మన్న, వృత్తి: రైతు
103. కె. నడిపి లక్ష్మన్న, S/o. కె. గజ్జలన్న, వృత్తి: రైతు
104. కె. లక్ష్మిదేవమ్మ, W/o. కె. చిన్న మడ్డిలేటి, వృత్తి: రైతు
105. ఎం. గిద్దంజినేయులు, S/o. చిన్న గిద్దయ్య, వృత్తి: రైతు
106. కె. నీలప్ప, S/o. ఎల్లప్ప, వృత్తి: రైతు
107. కె. శంకరమ్మ, W/o. ఎల్లప్ప, వృత్తి: రైతు
108. పి. పుల రంగన్న, S/o. కుంటి సుంకన్న, వృత్తి: రైతు
109. పి. సుంకులమ్మ, W/o. పి. పుల రంగన్న, వృత్తి: రైతు
110. ఎం. తిరుపతమ్మ, W/o. పెద్ద పెద్దయ్య, వృత్తి: రైతు
111. బి. కలావతి, W/o. వెంకటేష్, వృత్తి: రైతు
112. ఆర్. గోరల్, S/o. పెద్ద తిమ్మన్న, వృత్తి: రైతు
113. ఎం. తిమ్మన్న, S/o. బొద్దెన్న, వృత్తి: రైతు
114. ఆర్. ప్రహ్లాద్ రెడ్డి / ఆర్. నాగిరెడ్డి, వృత్తి: రైతు
115. పి. రంగన్న, S/o. జమ్మన్న, వృత్తి: రైతు
116. కె. ఈశ్వరయ్య, S/o. కృష్ణన్న, వృత్తి: రైతు
117. బి. వరలక్ష్మి, S/o. పెద్ద వెంకటేశ్వర్లు, వృత్తి: రైతు
118. ఎం. పెద్ద గిద్దయ్య, S/o. రామన్న, వృత్తి: రైతు
119. ఎం. వెంకటేశ్వర్లు, S/o. పెద్ద గిద్దయ్య, వృత్తి: రైతు
120. బి. కృష్ణయ్య, S/o. రాముడు, వృత్తి: రైతు
121. టీ. కేసన్న, S/o. టీ. పెద్ద వెంకట రాముడు, వృత్తి: రైతు
122. టీ. బిసన్న, S/o. ముత్యాలు, వృత్తి: రైతు
123. ఎం. కరింన్న, S/o. చాటన్న, వృత్తి: రైతు
124. ఎం. లక్ష్మిదేవి, W/o. ఎం. మడ్డిలేటి, వృత్తి: రైతు
125. ఎం. చిన్న లింగన్న, S/o. నడిపి సుంకన్న, వృత్తి: రైతు
126. కె. లక్ష్మిదేవి, W/o. శివ వెంకటేశ్వర్లు, వృత్తి: రైతు
127. పి. వెంకటేష్, S/o. తిరుపాలు, వృత్తి: రైతు
128. చాకలి చంద్రన్న, S/o. కేసన్న, వృత్తి: రైతు
129. పి. వెంకటేశ్వర్లు, S/o. ఎల్లప్ప, వృత్తి: రైతు
130. టీ. ఉసేని, S/o. మిన్నెల్ల, వృత్తి: రైతు
131. ఎం. సువర్ణమ్మ, W/o. వెంకటేశ్వర్లు, వృత్తి: రైతు
132. ఎం. పెద్ద కుమారన్న, S/o. సొన్న, వృత్తి: రైతు
133. ఎం. సూరన్న, S/o. చిన్న సుంకన్న, వృత్తి: రైతు
134. ఎం. రోగెన్న, S/o. కేశన్న, వృత్తి: రైతు
135. పి. అయ్యస్వామి, S/o. చిన్న గిద్దయ్య, వృత్తి: రైతు
136. సి. రాజ్‌కుమార్, S/o. సి. నరసింహులు, వృత్తి: రైతు
137. ఎం. సువర్ణమ్మ, W/o. శ్రీనివాసులు, వృత్తి: రైతు
138. మలిగపోగు యెర్రన్నాల, S/o. ఎం. గుండన్న, వృత్తి: రైతు
139. ఎల్. లక్ష్మిదేవి, W/o. గిద్దయ్య, వృత్తి: రైతు
140. ఎం. బొద్దెన్న, S/o. దౌలన్న, వృత్తి: రైతు
141. కె. రఘు, S/o. చిన్న బిసన్న, వృత్తి: రైతు
142. పి. బస్లియర్, S/o. పి. వెంకటేశ్వర్లు, వృత్తి: రైతు
143. పి. నడిపి కేసన్న, S/o. పి. కేసన్న, వృత్తి: రైతు
144. పి. తిమ్మప్ప, S/o. పి. చిన్న మారెప్ప, వృత్తి: రైతు
145. ఎం. లక్ష్మిదేవి, W/o. ఎం. సి. రంగయ్య, వృత్తి: రైతు
146. వి. గోపాల్, S/o. మల్లన్న, వృత్తి: రైతు
147. ఎం. కేశన్న, S/o. ఎం. శేషన్న, వృత్తి: రైతు
148. హరిజన రోగెన్న, S/o. కేశన్న, వృత్తి: రైతు
149. పెద్ద కట్టయ్య, S/o. బి. చిన్న వెంకటయ్య, వృత్తి: రైతు
150. బోవా గోవిందు, S/o. బి. వెంకట రాముడు, వృత్తి: రైతు
151. ఆర్. సురేంద్రబాబు, S/o. ఆర్. చిన్న తిమ్మన్న, వృత్తి: రైతు
152. మలిగపోగు రాముడు, S/o. గోపాల్, వృత్తి: రైతు
153. ఎం. సుధాకర్, S/o. ఎం. స్రింకన్న, వృత్తి: రైతు
154. చిన్న గిద్దయ్య, S/o. రామన్న, వృత్తి: రైతు
155. పి. రాముడు, S/o. బాదెసాబ్, వృత్తి: రైతు
156. ఎం. మణిక్యమ్మ, W/o. ఎం. నరసింహులు, వృత్తి: రైతు
157. ఈ. కేశవరెడ్డి, S/o. ఈ. నాగిరెడ్డి, వృత్తి: రైతు
158. కె. నడిపి జమ్మన్న, W/o. కె. పెద్ద చిన్నయ్య, వృత్తి: రైతు
159. పి. బాదెసాబ్, S/o. పి. పెద్ద ఎల్లప్ప, వృత్తి: రైతు
160. పరపోగు మడ్డమ్మ, W/o. పి. నాగేశ్, వృత్తి: రైతు
161. ఈ. ధర్మరెడ్డి, S/o. ఈ. సంజీవరెడ్డి, వృత్తి: రైతు
162. ఎం. నాగరాజు, S/o. ఎం. ఉసేని, వృత్తి: రైతు
163. ఎం. ఉసేని, S/o. ఎం. తిమ్మన్న, వృత్తి: రైతు
164. ఎం. మారెన్న, S/o. ఎం. కేశన్న, వృత్తి: రైతు
165. ఎం. పుష్పలత, W/o. ఎం. మారెన్న, వృత్తి: రైతు
166. కె. జయరాముడు, S/o. వై. చిన్న చిన్నయ్య, వృత్తి: రైతు
167. పక్కిరా హుస్సేన్ సాబ్, S/o. పి. చిన్న హుస్సేన్ సాబ్, వృత్తి: రైతు
168. బి. లక్ష్మన్న, S/o. ఎర్ర గిద్దయ్య, వృత్తి: రైతు
169. టీ. బిసన్న, S/o. ముత్యాలు, వృత్తి: రైతు
170. కె. చిన్న లక్ష్మన్న, S/o. కె. వెంకటరాముడు, వృత్తి: రైతు
171. కె. ఆదికేశమ్మ, W/o. కె. రాముడు, వృత్తి: రైతు
172. కె. సయ్యర్, S/o. కె. రామన్న, వృత్తి: రైతు
173. కె. చిన్న జమ్మన్న, W/o. పెద్ద చిన్నయ్య, వృత్తి: రైతు
174. కె. నాగేశ్వరమ్మ, W/o. చిన్న జమ్మన్న, వృత్తి: రైతు
175. కె. లక్ష్మి రెడ్డి, S/o. చిన్న నారాయణ రెడ్డి, వృత్తి: రైతు
176. కె. పద్మవతమ్మ, W/o. కె. లక్ష్మి రెడ్డి, వృత్తి: రైతు
177. కె. మహేష్, S/o. కె. కృష్ణయ్య, వృత్తి: రైతు
178. కె. సరోజా, S/o. కె. మహేష్, వృత్తి: రైతు
179. ఎం. కుళ్ళయ్యప్ప, S/o. ఎం. అంజనేయ, వృత్తి: రైతు
180. ఎం. మడక్క, S/o. ఎం. కుళ్ళయే, వృత్తి: రైతు
181. ఎం. రామాంజనేయులు, S/o. కుళ్ళయ్యప్ప, వృత్తి: రైతు
182. టీ. పర్వతమ్మ, W/o. టీ. మహేష్, వృత్తి: రైతు
183. కె. తిక్కయ్య, S/o. పక్కిరన్న, వృత్తి: రైతు
184. బి. స్వామి, S/o. బి. మిన్నెల్ల, వృత్తి: రైతు
185. ఎం. చిత్తెర్మా, S/o. ఎం. లక్ష్మన్న, వృత్తి: రైతు
186. ఎం. కేశన్న, S/o. ఎం. హనుమంతు, వృత్తి: రైతు
187. ఎం. శివ నరసింహులు, S/o. ఎం. మద్దిలేటి, వృత్తి: రైతు
188. ఎం. నారాయణమ్మ, W/o. ఎం. మద్దిలేటి, వృత్తి: రైతు
189. ఎం. దేవన్న, S/o. ఎల్లప్ప, వృత్తి: రైతు
190. కె. శంకరన్న, S/o. కె. కిస్టన్న, వృత్తి: రైతు
191. ఆర్. లక్ష్మికాంత్ రెడ్డి, S/o. ఆర్. పట్టణం రెడ్డి, వృత్తి: రైతు
192. కె. చిన్న మద్దిలేటి, S/o. కె. కిస్టన్న, వృత్తి: రైతు
193. మనుగొండ మస్తాన్, S/o. పెద్ద తిక్కయ్య, వృత్తి: రైతు
194. ఎం. దస్తగిరమ్మ, W/o. ఎల్లస్వామి, వృత్తి: రైతు
195. పి. వేమటప్ప, S/o. పి. పెద్ద వెల్లప్ప, వృత్తి: రైతు
196. కె. పద్మవతమ్మ, W/o. కె. రంగ రెడ్డి, వృత్తి: రైతు
197. కె. వరప్రసాద్ రెడ్డి, S/o. కె. రంగ రెడ్డి, వృత్తి: రైతు
198. జి. యుగంధర్ రెడ్డి, S/o. ఓ. గిద్దా రెడ్డి, వృత్తి: రైతు
199. ఎం. సోమక్క, S/o. ఎం. చంటి, వృత్తి: రైతు
200. ఎం. సురేంద్రబాబు, S/o. ఎం. చత్తెన్న, వృత్తి: రైతు
201. కె. నాగ సుంకన్న, S/o. కె. చిన్న లక్ష్మన్న, వృత్తి: రైతు
202. బి. నీలాంబర్ సింగ్, S/o. బి. అర్జున్ సింగ్, వృత్తి: రైతు
203. బి. అర్జున్ సింగ్, S/o. బి. నీలాంబర్ సింగ్, వృత్తి: రైతు
204. ఆర్. జగదీశ్వర్ రెడ్డి, S/o. ఆర్. లక్ష్మికాంత్ రెడ్డి, వృత్తి: రైతు
205. ఆర్. నరసింహులు, S/o. ఆర్. దక్కన్న, వృత్తి: రైతు
206. రోటికటి చంద్రమ్మ, W/o. ఎర్రన్న, వృత్తి: రైతు
207. ఆర్. యశోధా, S/o. రామచంద్రుడు, వృత్తి: రైతు
208. ఎస్. రామచంద్రుడు, S/o. దుబ్బన్న, వృత్తి: రైతు

"ప్రతివాదులు 6 నుండి 208 వరకు గూడిపాడు గ్రామం, గూడూరు మండలం, కర్నూలు జిల్లా నివాసితులు.

209. కె. లక్ష్మన్న, S/o. కె. శివ రాముడు, వృత్తి: రైతు
210. కె. గంగమ్మ, W/o. కె. రామాంజనేయులు, వృత్తి: రైతు
211. సోయా రాముడు, S/o. ఎర్రబటి మాదన్న, వృత్తి: రైతు
212. సి. సుంకన్న, S/o. సి. చిన్న బజారి, వృత్తి: రైతు
213. సి. వెంకటేశనారమ్మ, W/o. సి. చిన్న బజారి, వృత్తి: రైతు
214. సి. సతీష్, S/o. సి. చిన్న బజారి, వృత్తి: రైతు
215. ఎల్. చిన్న రంగా రెడ్డి, S/o. ఎల్. నాగి రెడ్డి, వృత్తి: రైతు
216. ఎల్. మధుసూదన్ రెడ్డి, S/o. ఎల్. చిన్న రంగా రెడ్డి, వృత్తి: రైతు
217. కె. వెంకటేశ్, S/o. కె. రాముడు, వృత్తి: రైతు
218. కె. పద్మావతి, W/o. కె. వెంకటేశ్, వృత్తి: రైతు
219. కె. మారెమ్మ, S/o. కె. రాముడు, వృత్తి: రైతు
220. ఐ. సి. ఎల్లమ్మ, W/o. కె. లక్ష్మి రెడ్డి, వృత్తి: రైతు
221. బి. కృష్ణపాహ, S/o. బి. నాగన్న, వృత్తి: రైతు
222. బి. సలిం బస్రా, S/o. బి. అసాన్ సాహెబ్, వృత్తి: రైతు
223. ఎస్. అసాన్ సాహెబ్, S/o. ఎస్. కాసిమ్ సాహెబ్, వృత్తి: రైతు
224. బి. చిన్న హనుమన్న, S/o. బి. రాముడు, వృత్తి: రైతు
225. యు. శారద, S/o. యు. జయరామి రెడ్డి, వృత్తి: రైతు
226. సి. వెంకట్రాముడు, S/o. సి. లక్ష్మన్న, వృత్తి: రైతు
227. సి. కిష్టమ్మ, W/o. సి. వెంకట్రాముడు, వృత్తి: రైతు
228. సి. అలిషా, S/o. సి. వెంకట్రాముడు, వృత్తి: రైతు
229. సి. అనిత, W/o. సి. అలిషా, వృత్తి: రైతు
230. సి. రంగన్న, S/o. సి. వెంకట్రాముడు, వృత్తి: రైతు
231. సి. గోవిందమ్మ, W/o. సి. రంగన్న, వృత్తి: రైతు
232. సి. పాండురంగుడు, S/o. సి. వెంకట్రాముడు, వృత్తి: రైతు
233. వి. సుగుణమ్మ, W/o. వి. రామేశ్వరయ్య, వృత్తి: రైతు
234. యు. రామేశ్వర్ రెడ్డి, S/o. యు. తిమ్మా రెడ్డి, వృత్తి: రైతు
235. యు. రంగవెణమ్మ, W/o. యు. రామేశ్వర్ రెడ్డి, వృత్తి:రైతు
236. టి. నడిపి గిడ్డయ్య, S/o. టి. శేషన్న, వృత్తి: రైతు
237. టి. రవి, S/o. టి. నడిపి గిడ్డయ్య, వృత్తి: రైతు
238. ఆర్. రాజా రెడ్డి, S/o. ఆర్. మహమద్ రెడ్డి, వృత్తి: రైతు
239. కె. బ్రహ్మయ్య, S/o. కె. వీరయ్య, వృత్తి: రైతు
240. కె. రాఘవాచారి, S/o. కె. బ్రహ్మయ్య, వృత్తి: రైతు
241. బి. పెద్ద హనుమన్న, S/o. పప్పు రామన్న, వృత్తి: రైతు
242. బి. భాగ్యమ్మ, W/o. బి. పెద్ద హనుమన్న, వృత్తి: రైతు
243. బి. హనుమంతు, S/o. బి. రామచంద్రుడు, వృత్తి: రైతు
244. టి. తిప్పన్న, S/o. టి. సుంకన్న, వృత్తి: రైతు
245. టి. నాగమ్మ, W/o. టి. సుంకన్న, వృత్తి: రైతు
246. కె. సుధాకర్, S/o. కె. సుంకన్న, వృత్తి: రైతు
247. కె. గిడమ్మ, W/o. కె. సుంకన్న, వృత్తి: రైతు
248. కె. వీరేశ్, S/o. కె. సుంకన్న, వృత్తి: రైతు
249. కె. గోపాలయ్య ఆచారి, S/o. కె. చిన్న వీరయ్య ఆచారి, వృత్తి: రైతు
250. ఎం. నాగమ్మ, W/o. ఎం. చిరంజీవి, వృత్తి: రైతు
251. బి. పుల్లన్న, S/o. బి. సుంకన్న, వృత్తి: రైతు
252. బి. వెంకటేశ్వరమ్మ, W/o. బి. పుల్లన్న, వృత్తి: రైతు
253. కె. నాగభూషణాచారి, S/o.కె.రంగస్వామిచారి, వృత్తి: రైతు
254. హెచ్. రాముడు, S/o. హెచ్. పెద్ద రాముడు, వృత్తి: రైతు
255. బి. కాసిమన్న, S/o. బి. తిమ్మప్ప, వృత్తి: రైతు
256. డి. చిన్న గోకారి, S/o. డి. సంతన్న, వృత్తి: రైతు
257. కె. చిన్న రాముడు, S/o. కె. రంగన్న, వృత్తి: రైతు
258. కె. బీమక్క, S/o. కె. రంగన్న, వృత్తి: రైతు
259. కె. రంగమ్మ, W/o. కె. రోగెన్న, వృత్తి: రైతు
260. రామలక్ష్మయ్యచారి, S/o. మల్లయ్యచారి, వృత్తి: రైతు
261. యు. రామకృష్ణ రెడ్డి, S/o. యు. బుచ్చి రెడ్డి, వృత్తి: రైతు
262. యు. రంగ రెడ్డి, S/o. యు. రామకృష్ణ రెడ్డి, వృత్తి: రైతు
263. బి. శంకర్, S/o. బి. నాగన్న, వృత్తి: రైతు
264. బి. పద్మావతి, W/o. బి. శంకర్, వృత్తి: రైతు
265. యు. రఘునాథ్ రెడ్డి, S/o. యు. పెద్ద రెడ్డి, వృత్తి: రైతు
266. యు.సులోచనమ్మ,W/o.యు.రఘునాథ్ రెడ్డి, వృత్తి: రైతు
267. యు.పాండురంగ రెడ్డి, S/o.యు.రఘునాథ్ రెడ్డి,వృత్తి: రైతు
268. ఎం. ఖలిల్, S/o. ఎం. ఖాజా హుస్సేన్, వృత్తి: రైతు
269. షేక్ మజిర్, S/o. ఎస్. అసాన్ సాహెబ్, వృత్తి: రైతు
270. కె. రాముడు, S/o. కె. చిన్న హనుమన్న, వృత్తి: రైతు
271. కె. హనుమన్న, S/o. కె. లక్ష్మన్న, వృత్తి: రైతు
272. బి. శాంతన్న, S/o. బి. నాగన్న, వృత్తి: రైతు
273. ఎల్. పాండురంగ రెడ్డి, S/o. ఎల్. నాగి రెడ్డి, వృత్తి: రైతు
274. ఎల్. రుత్విక్ కుమార్ రెడ్డి, S/o. ఎల్. పెద్ద రంగ రెడ్డి, వృత్తి: రైతు
275. ఎల్. రాకేశ్ కుమార్ రెడ్డి, S/o. ఎల్. పెద్ద రంగ రెడ్డి, వృత్తి: రైతు
276. ఎల్. రఘునాథ్ రెడ్డి, S/o. ఎల్. పెద్ద రంగ రెడ్డి, వృత్తి: రైతు
277. ఎల్. పెద్ద రంగ రెడ్డి, S/o. ఎల్. నాగి రెడ్డి, వృత్తి: రైతు
278. ఎల్. రామేశ్వరమ్మ, W/o. ఎల్. పెద్ద రంగ రెడ్డి, వృత్తి: రైతు
279. ఎల్. నాగేశ్వర్ రెడ్డి, S/o. ఎల్. పెద్ద రంగ రెడ్డి, వృత్తి: రైతు
280. ఎం. రంగమ్మ, W/o. ఎం. నాగేంద్రప్ప, వృత్తి: రైతు
281. బి. వెంకట కృష్ణ రెడ్డి, S/o. బి. రామి రెడ్డి, వృత్తి: రైతు
282. బి. రామేశ్వరమ్మ, W/o. బి. వెంకట కృష్ణ రెడ్డి, వృత్తి: రైతు
283. బి. శ్రీనివాస రెడ్డి, S/o. బి. వెంకట కృష్ణ రెడ్డి, వృత్తి: రైతు
284. బి. వెంకటేశ్వర్ రెడ్డి, S/o. బి. వెంకట కృష్ణ రెడ్డి, వృత్తి: రైతు
285. కె. శకుంతలమ్మ, W/o. కె. శాంతన్న, వృత్తి: రైతు
286. బి. హనుమన్న, S/o. బి. బ్రహ్మచంద్రుడు, వృత్తి: రైతు
287. బి. రామాంజనేయులు, S/o. బి. మినెల్లా, వృత్తి: రైతు
288. బి. పెద్ద హనుమన్న, S/o. బి. రామాంజనేయులు, వృత్తి: రైతు
289. బి.చిన్నహనుమన్న,S/o.బి.రామాంజనేయులు,వృత్తి: రైతు
290. బి. అంజనేయులు,S/o.బి.రామాంజనేయులు, వృత్తి: రైతు
291. బి. వెంకటేశ్వార్లు, S/o. ఎన్. రామన్న, వృత్తి: రైతు
292. కె రాముడు, S/o. కె పి లక్ష్మన్నా, వృత్తి: రైతు
293. కె మద్దమ్మ, W/o. కె పి లక్ష్మన్నా, వృత్తి: రైతు
294. కె సుంకన్నా, S/o. కె పి లక్ష్మన్నా, వృత్తి: రైతు
295. ఉ రామి రెడ్డి, S/o. ఉ నారాయణ రెడ్డి, వృత్తి: రైతు
296. కె బజారు, S/o. కె చిన్నగోపాలు, వృత్తి: రైతు
297. కె రామలక్ష్మి, S/o. కె బజారు, వృత్తి: రైతు
298. కె రంగమ్మ, W/o. కె చిన్నగోపాలు, వృత్తి: రైతు
299. ఐ ఐ కె మల్లప్పా, S/o. కె చిన్నగోపాలు, వృత్తి: రైతు
300. కె కృష్ణ, S/o. కె గోపాల్, వృత్తి: రైతు
301. కె మాలప్ప, S/o. కె గోపాల్, వృత్తి: రైతు
302. కె శివమ్మ, W/o. కె నాగన్నా, వృత్తి: రైతు
303. కె చిన్న లక్ష్మన్నా, S/o. కె కటన్నా, వృత్తి: రైతు
304. కె లక్ష్మి, S/o. కె చిన్న లక్ష్మన్నా, వృత్తి: రైతు
305. బి తమ్మన్నా, W/o. బి మద్దిలేటి, వృత్తి: రైతు
306. బి సువర్ణ, S/o. బి తమ్మన్నా, వృత్తి: రైతు
307. కె వేణుగోపాల్, S/o. కె గోపాల్, వృత్తి: రైతు
308. కె రమేశ్వరి, S/o. కె వేణుగోపాల్, వృత్తి: రైతు
309. కె సాయి అనుదీప్, S/o. కె మాలప్ప, వృత్తి: రైతు
310. ఉ కోదండరామిరెడ్డి, S/o. ఉ రంగారెడ్డి, వృత్తి: రైతు
311. ఉ కృష్ణవేణమ్మ, W/o. ఉ కోదండరామిరెడ్డి, వృత్తి: రైతు
312. కె చిన్నరాముడు, S/o. కె తిక్కయ్య, వృత్తి: రైతు
313. కె కృష్ణ, S/o. కె చిన్నరాముడు, వృత్తి: రైతు
314. కె మస్తాన్, S/o. కె చిన్నరాముడు, వృత్తి: రైతు
315. సి శేషమ్మ, W/o. సి పెద్ద అలిషా, వృత్తి: రైతు
316. సి మహేష్, S/o. సి పెద్ద అలిషా, వృత్తి: రైతు
317. సి శివ, S/o. సి పెద్ద అలిషా, వృత్తి: రైతు
318. సి హరికృష్ణ, S/o. సి పెద్ద అలిషా, వృత్తి: రైతు
319. సి మహేశ్వరమ్మ, W/o. సి అయ్యన్నా, వృత్తి: రైతు
320. కె సుజాతమ్మ, W/o. కె మహానంది, వృత్తి: రైతు
321. బి చిన్న లింగన్నా, S/o. బి హనుమన్నా, వృత్తి: రైతు
322. కె పెద్దరాముడు, S/o. కె రంగన్నా, వృత్తి: రైతు
323. డి మద్దిలేటి, S/o. డి యంగప్ప, వృత్తి: రైతు
324. బి సోమేశ్వరమ్మ, W/o. బి ఈశ్వరన్నా, వృత్తి: రైతు
325. రాజొల్మునెమ్మ, S/o. ఆర్ రాముడు, వృత్తి: రైతు
326. హెచ్ ఆనంద్, S/o. హెచ్ రంగన్నా, వృత్తి: రైతు
327. టి సుధాకర్, S/o. టి రాముడు, వృత్తి: రైతు
328. టి రాముడు, S/o. టి శేషన్నా, వృత్తి: రైతు
329. ఎం రాజశేఖర్ రెడ్డి, S/o. ఎం సుంకి రెడ్డి, వృత్తి: రైతు
330. ఎం బాస్కర్ రెడ్డి, S/o. ఎం సుంకి రెడ్డి, వృత్తి: రైతు
331. జె మహేశ్వర రెడ్డి, S/o. జె హనుమంతు రెడ్డి, వృత్తి: రైతు
332. బి లింగమ్మ, W/o. బి లింగన్నా, వృత్తి: రైతు
333. వి కిస్తన్నా, S/o. వి దేవేంద్ర, వృత్తి: రైతు
334. ఎం తిరుమల్ రెడ్డి, S/o. ఎం లక్ష్మి రెడ్డి, వృత్తి: రైతు
335. జ లక్ష్మి రెడ్డి, S/o. జ హనుమంతు రెడ్డి, వృత్తి: రైతు
336. మల్లికార్జునరావు, S/o. బి తిమ్మన్నా, వృత్తి: రైతు
337. బి బాస్కరమ్మ, W/o. బి షీలన్నా, వృత్తి: రైతు
338. ఎం గొకారి, S/o. ఎం పాపన్నా, వృత్తి: రైతు
339. కె జయరామి రెడ్డి, S/o. కె లక్ష్మి రెడ్డి, వృత్తి: రైతు
340. టి సూర్య, S/o. టి సంజన్నా, వృత్తి: రైతు
341. బి హనుమన్నా, S/o. బి నాగన్నా, వృత్తి: రైతు
342. బి అంజినమ్మ, W/o. బి నాగన్నా, వృత్తి: రైతు
343. బి తిక్కన్నా, S/o. సిరన్నా, వృత్తి: రైతు
344. కె శంకరయ్య, S/o. కె వీరయ్య, వృత్తి: రైతు
345. జ కేశవులు స్వామి, S/o. జ పెద్దయ్య, వృత్తి: రైతు
346. సి రంగన్నా, S/o. సి పెద్ద లక్ష్మన్నా, వృత్తి: రైతు
347. సి లక్ష్మి, S/o. సి రంగన్నా, వృత్తి: రైతు
348. సి మద్దిలేటి, S/o. సి పెద్ద లక్ష్మన్నా, వృత్తి: రైతు
349. ఆర్ తిరుమల్ రెడ్డి, S/o. ఆర్ తిరుమల్ రెడ్డి, వృత్తి: రైతు
350. ఆర్ సుజాతమ్మ, W/o. ఆర్ తిరుమల్ రెడ్డి, వృత్తి: రైతు
351. ఆర్ పెద్ద రెడ్డి, S/o. ఆర్ తిరుమల్ రెడ్డి, వృత్తి: రైతు
352. ఆర్ వెంకటేశ్వర రెడ్డి, S/o. ఆర్ తిరుమల్ రెడ్డి,వృత్తి: రైతు
353. కె వీరేశ్, S/o. కె చిన్న రాముడు, వృత్తి: రైతు
354. కె హనుమంతు, S/o. కె చిన్న రాముడు, వృత్తి: రైతు
355. రామాంజనేయులు, S/o. జి పెద్దయ్య, వృత్తి: రైతు
356. డి రామకృష్ణ, S/o. డి నాగన్నా, వృత్తి: రైతు

ప్రతివాదులు No. 209 to 356 నివాసం: మునగల గ్రామం, గూడూరు మండలం, కర్నూలు జిల్లా.

357. టి. పాపన్న, S/o. టి. మద్దిలేటి, వృత్తి: రైతు
358. బి. రఘునాథ్ సింగ్, S/o. బి. కిషాన్ సింగ్, వృత్తి: రైతు
359. జ. సుంకన్న, S/o. జ. మల్లయ్య, వృత్తి: రైతు
360. వి. లింగా రెడ్డి, S/o. వి. రామి రెడ్డి, వృత్తి: రైతు
361. జ. మోరెన్న, S/o. లింగన్న, వృత్తి: రైతు

ప్రతివాదులు సంఖ్య 357 నుంచి 361 విరి నివాసం – మునగల గ్రామం, గూడూరు మండలం, కర్నూలు జిల్లా.

ఆర్. విజయ శేఖర్ రెడ్డి, S/o తెలియదు, వృత్తి: రైతు
362. యందపల్లె మాణిక్య రెడ్డి, S/o తెలియదు, వృత్తి: రైతు
363. యందపల్లె మదనమ్మ, W/o తెలియదు, వృత్తి: రైతు
364. ఆర్. శివా రెడ్డి, S/o తెలియదు, వృత్తి: రైతు
365. మైగపోగు చిన్న కేశన్న, S/o తెలియదు, వృత్తి: రైతు
366. మలిగపోగు గోకరి, S/o తెలియదు, వృత్తి: రైతు
367. వి. గోపాల్ రెడ్డి, S/o తెలియదు, వృత్తి: రైతు
368. కె. వెంకటేశ్వర్లు, S/o తెలియదు, వృత్తి: రైతు
369. మలిగపోగు చిన్నలక్ష్మన్న,S/o తెలియదు, వృత్తి: రైతు
370. రోటికాటి ఢాకన్న, S/o తెలియదు, వృత్తి: రైతు
371. చిన్న గిడ్డయ్య, S/o తెలియదు, వృత్తి: రైతు
372. కురువ లక్ష్మన్న, S/o తెలియదు, వృత్తి: రైతు
373. హరిజాణ నాగేంద్రమ్మ, W/o తెలియదు, వృత్తి: రైతు
374. కురువ మాహేశ్వరమ్మ, W/o తెలియదు, వృత్తి: రైతు
375. బి. హనుమంతు, S/o తెలియదు, వృత్తి: రైతు
376. యందపల్లె శివ కేశవ రెడ్డి, S/o తెలియదు, వృత్తి: రైతు
377. మలిగపోగు పెద్దయ్య, S/o తెలియదు, వృత్తి: రైతు
378. పరపోగు అనిత, W/o తెలియదు, వృత్తి: రైతు
379. పుల్లా రంగన్న, S/o తెలియదు, వృత్తి: రైతు
380. సి. పెద్ద మినెల, S/o తెలియదు, వృత్తి: రైతు
381. సి. నడిపి మినెల, S/o తెలియదు, వృత్తి: రైతు
382. కురువ వెంకటప్ప, S/o తెలియదు, వృత్తి: రైతు
383. చకలి వెంకటేశ్వర్లు, S/o తెలియదు, వృత్తి: రైతు
384. ఉట్టికల వెంకటరాముడు, S/o తెలియదు, వృత్తి: రైతు
385. చకలి మౌలాలి, S/o తెలియదు, వృత్తి: రైతు
386. వరణిపోగు డేవిడ్, S/o తెలియదు, వృత్తి: రైతు
387. కురువరి శ్రీనివాసులు, S/o తెలియదు, వృత్తి: రైతు
388. బండేలా శ్రీను, S/o తెలియదు, వృత్తి: రైతు
389. ఆర్. సుగుణమ్మ, W/o తెలియదు, వృత్తి: రైతు
390. బోవ చిన్న వెంకటేశ్వర్లు, S/o తెలియదు, వృత్తి: రైతు
391. మలిగపోగు ముంతన్న, S/o తెలియదు, వృత్తి: రైతు
392. కురువ శివ కృష్ణ, S/o తెలియదు, వృత్తి: రైతు
393. కురువ వెంకటేశ్వర్లు, S/o తెలియదు, వృత్తి: రైతు
394. మలిగపోగు పెద్ద గిడ్డల, S/o తెలియదు, వృత్తి: రైతు
395. మలియపోగు రామేశ్వరమ్మ, W/o తెలియదు, వృత్తి: రైతు
396. బోయ రంగన్న, S/o తెలియదు, వృత్తి: రైతు
397. బోయ బాలకృష్ణ, S/o తెలియదు, వృత్తి: రైతు
398. బోయ లక్ష్మిదేవమ్మ, W/o తెలియదు, వృత్తి: రైతు
399. బండేలా మధుసూదన్, S/o తెలియదు, వృత్తి: రైతు
400. ఆర్. కేశవ రెడ్డి, S/o తెలియదు, వృత్తి: రైతు
401. నాయక నాగరాజు, S/o తెలియదు, వృత్తి: రైతు
402. కురువ నీలప్ప, S/o తెలియదు, వృత్తి: రైతు
403. ఎం. అంజిత, S/o తెలియదు, వృత్తి: రైతు
404. మలిగపోగు అయ్యన్న, S/o తెలియదు, వృత్తి: రైతు
405. మలిగపోగు రాజు కుమార్, S/o తెలియదు, వృత్తి: రైతు
406. మలిగపోగు పెద్ద లక్ష్మన్న, S/o తెలియదు, వృత్తి: రైతు
407. మలిగపోగు చిన్న సున్నక్కన్న, S/o తెలియదు, వృత్తి: రైతు
408. పరపగు బాస్కర్, S/o తెలియదు, వృత్తి: రైతు
409. బి. మద్దిలేటి, S/o తెలియదు, వృత్తి: రైతు
410. కురువ వెంకటేశ్వరమ్మ, S/o తెలియదు, వృత్తి: రైతు
411. కురువ శంకరయ్య, S/o తెలియదు, వృత్తి: రైతు
412. కురువ చిన్న మద్దిలేటి, S/o తెలియదు, వృత్తి: రైతు
413. బట్టిన లక్ష్మి, S/o తెలియదు, వృత్తి: రైతు
414. గొల్ల కృష్ణ, S/o తెలియదు, వృత్తి: రైతు
415. మలిగపోగు కేశన్న, S/o తెలియదు, వృత్తి: రైతు
416. కురువ సావరన్న, S/o తెలియదు, వృత్తి: రైతు
417. గొరుకు నడిపి నల్లన్న, S/o తెలియదు, వృత్తి: రైతు
418. రంగారెడ్డిగారి మధుసూదన్ రెడ్డి, S/o తెలియదు, వృత్తి: రైతు
419. రంగారెడ్డిగారి జ్యోతి, S/o తెలియదు, వృత్తి: రైతు
420. రంగారెడ్డిగారి ఖాసి రెడ్డి, S/o తెలియదు, వృత్తి: రైతు
421. బంగారు పెద్ద రెడ్డి, S/o తెలియదు, వృత్తి: రైతు
422. రెడ్డిగారి శారద, W/o తెలియదు, వృత్తి: రైతు
423. రెడ్డిగారి లక్ష్మి రెడ్డి, S/o తెలియదు, వృత్తి: రైతు
424. రెడ్డిగాన్ వెంకటేశ్వరరెడ్డి రెడ్డి, S/o తెలియదు, వృత్తి: రైతు
425. రెడ్డిగారి లక్ష్మికాంతరెడ్డి, S/o తెలియదు, వృత్తి: రైతు
426. కె. రాముడు, S/o తెలియదు, వృత్తి: రైతు
427. బండయల వెంకటరాముడు, S/o తెలియదు, వృత్తి: రైతు
428. ఆర్. సత్యనారాయణ రెడ్డి, S/o తెలియదు, వృత్తి: రైతు
429. వల్లిచక్కగారి శోభావతమ్మ,W/oతెలియదు,వృత్తి: రైతు
430. బంగారు కృష్ణా రెడ్డి, S/o తెలియదు, వృత్తి: రైతు
431. కె. రజనికాంత్ రెడ్డి, S/o తెలియదు, వృత్తి: రైతు
432. కె. విజయ సారథి రెడ్డి, S/o తెలియదు, వృత్తి: రైతు
433. కె. వెంకట రంగ రెడ్డి, S/o తెలియదు, వృత్తి: రైతు
434. కురువ పెద్ద లక్ష్మన్న, S/o తెలియదు, వృత్తి: రైతు
435. తెలుగు మహేష్, S/o తెలియదు, వృత్తి: రైతు
436. ఎం. పెద్ద బేసన్న, S/o తెలియదు, వృత్తి: రైతు
437. కురువ గోవిందమ్మ, W/o తెలియదు, వృత్తి: రైతు
438. కురువ వెంకటేష్, S/o తెలియదు, వృత్తి: రైతు
439. కురువ బట్టన్న, S/o తెలియదు, వృత్తి: రైతు
440. కె. రామకిష్టమ్మ, W/o తెలియదు, వృత్తి: రైతు
441. కొండటి చిన్న బిసన్న, S/o తెలియదు, వృత్తి: రైతు
442. చకటి బజారమ్మ, W/o తెలియదు, వృత్తి: రైతు
443. బోయ వెంకటేశ్వరమ్మ, W/o తెలియదు, వృత్తి: రైతు
444. కురువ మహేష్, S/o తెలియదు, వృత్తి: రైతు
445. కురువ గిడ్డయ్య, S/o తెలియదు, వృత్తి: రైతు

ప్రతివాదులు సంఖ్య 362 నుండి 446 వరకు ఉన్నవారు అందరూ కర్నూలు జిల్లా, గూడూరు మండలం, గూడూరు గ్రామంలో నివాసం ఉంటున్నారు.

447. బి. చిన్న దస్తగిరి, S/o పెద్ద దస్తగిరి, వృత్తి: రైతు
448. ఎ. కరుణాకర్ రెడ్డి, S/o ఎ. మాల్లా రెడ్డి, వృత్తి: రైతు
449. ఎం. నాగమ్మ, W/o చిరంజీవి, వృత్తి: రైతు
450. పి. బాడే బీ, S/o పెద్దయ్య, వృత్తి: రైతు
451. ఎం. ఖాసిమన్న, S/o రంగన్న, వృత్తి: రైతు
452. ఉ. రామాంజనేయులు, S/o తిమ్మప్ప, వృత్తి: రైతు
453. ఉ. పెద్ద తిమ్మప్ప, S/o తిరుమలన్న, వృత్తి: రైతు
454. ఉ. వెంకటేశ్వర్లు, S/o ఉ. వెంకటప్ప, వృత్తి: రైతు
455. కె. భారతి, S/o ఖాసిం, వృత్తి: రైతు
456. కె. లక్ష్మీ దేవి, S/o హనుమంతు, వృత్తి: రైతు
457. పి. ఖాజా బి, S/o పి. ఖాసిం, వృత్తి: రైతు
458. కురువ బజారి, S/o కె. ఎరన్న, వృత్తి: రైతు
459. బోయ అరుణ, S/o బి. రామాంజనేయులు, వృత్తి: రైతు
460. ఉ. సుధాకర్, S/o పెద్ద తిమ్మప్ప, వృత్తి: రైతు
461. బి. దస్తగిరమ్మ, W/o చిన్న దస్తగిరి, వృత్తి: రైతు
462. ఉ. వెంకటేశ్వర్లు, S/o ఉ. గిడ్డల, వృత్తి: రైతు
463. ఉ. బాలాంజనేయులు, S/o ఉ. హనుమంతు, వృత్తి: రైతు
464. ఉ. రామాంజనేయులు, S/o ఉ. హనుమంతు, వృత్తి: రైతు
465. బి. శివనాగి రెడ్డి, S/o బి. గంగి రెడ్డి, వృత్తి: రైతు
466. పింజరి దస్తగిరి, S/o పింజరి ఉసేరిణ, వృత్తి: రైతు
467. బి. రామాంజనేయులు, S/o రామన్న, వృత్తి: రైతు
468. బోయ చంద్రమ్మ, W/o బోయ రాముడు, వృత్తి: రైతు
469. బోయ పెద్ద సుంకన్న, S/o బోయ నాగన్న, వృత్తి: రైతు
470. కురువ రంగన్న, S/o కె. లక్ష్మన్న, వృత్తి: రైతు
471. ఉప్పరి మల్లికార్జున, S/o ఉప్పరి చిన్న తిమ్మప్ప, వృత్తి: రైతు
472. ఉప్పరి పద్దరమ్మ, S/o ఉప్పరి చిన్న తిమ్మప్ప, వృత్తి: రైతు
473. ఉప్పరి చిన్న తిమ్మప్ప, S/o తిరుమలన్న, వృత్తి: రైతు
474. పింజన్ ఖాజా బి, S/o పింజరి ఇస్మాయిల్, వృత్తి: రైతు
475. పింజరి ఇస్మాయిల్, S/o పింజరి ఆసాన్, వృత్తి: రైతు
476. పింజరి నడిపి వైల్, S/o పింజన్ పెద్ద ఆసాన్, వృత్తి: రైతు
477. మాల లక్ష్మన్న, S/o మామ పెద్ద నాగన్న, వృత్తి: రైతు
478. మున్నెయ్యగారి రంగన్న, S/o మున్నెయ్యగారి నాగన్న, వృత్తి: రైతు
479. పింజరి హసనమ్మ, W/o పింజరి దస్తగిరి, వృత్తి: రైతు
480. ఎన్. రాముడు, S/o రంగస్వామి, వృత్తి: రైతు
481. బోయ శంకర్, S/o పెద్ద సుంకన్న, వృత్తి: రైతు
482. వెంకటేశ్వరమ్మ, W/o యంగప్ప, వృత్తి: రైతు
483. ఉ. పెద్దక్క, S/o డుబ్బ ఖాసిం, వృత్తి: రైతు
484. ఉప్పరి అరుణ, S/o ఉప్పరి గోపాల్, వృత్తి: రైతు
485. బి. నాగమ్మ, W/o తిమ్మప్ప, వృత్తి: రైతు
486. బి. వెంకటమ్మ, W/o సంజన్న, వృత్తి: రైతు
487. గువ్వల రాముడు, S/o హనుమంతు, వృత్తి: రైతు
488. బోయ సంజన్న, S/o గొకరి, వృత్తి: రైతు
489. బి. హనుమంతు, S/o బి. అంజనేయులు, వృత్తి: రైతు
490. బి. సుంకులమ్మ, W/o బి. ఖాసిరన్న, వృత్తి: రైతు
491. బోయ ఖాసిమన్న, S/o తిరన్నప్ప, వృత్తి: రైతు
492. బి. చిన్న రంగన్న, S/o బి. రాముడు, వృత్తి: రైతు
493. బోయ గోపాల్, S/o బి. ఖాసిమన్న, వృత్తి: రైతు
494. బి. చిన్న హనుమన్న, S/o బి. రాముడు, వృత్తి: రైతు
495. బోవ పలగు, S/o బి. హనుమన్న, వృత్తి: రైతు
496. బి. హనుమంతు, S/o బి. రామచంద్రుడు, వృత్తి: రైతు
497. ఉ. గోపాల్, S/o ఉ. హనుమంతు, వృత్తి: రైతు
498. మాలే కృష్ణ, S/o మాలే చెన్నప్ప, వృత్తి: రైతు
499. రాజా బిచుపల్లి, S/o రాముడు, వృత్తి: రైతు
500. బి. సత్యమ్మ, W/o జయన్న, వృత్తి: రైతు
501. కుమ్మరి వినోద్ అచన్, S/o కుమ్మరి శంకరయ్య, వృత్తి: రైతు
502. కమ్మరి శంకరయ్య, W/o కమ్మరి వేరయ్య, వృత్తి: రైతు
503. ఉ. పెద్ద ఖాసిం, S/o ఖాసిన్నన్న, వృత్తి: రైతు
504. బోయ శ్రీనివాసులు, S/o బోయ పెద్దయ్య, వృత్తి: రైతు
505. జె. సౌజన్య, S/o మహేశ్వర రెడ్డి, వృత్తి: రైతు
506. బి. బజారి, S/o సుంకన్న, వృత్తి: రైతు
507. ఎం. రాజశేఖర్ రెడ్డి, S/o పిటిషనర్‌కు తెలియదు, వృత్తి: రైతు
508. బి. మురళి మోహన్ రెడ్డి, S/o చంద్రశేఖర్ రెడ్డి, వృత్తి: రైతు
509. బి. ఇంద్రసేన రెడ్డి, S/o చంద్రశేఖర్ రెడ్డి, వృత్తి: రైతు
510. పి. ఖాసింవలి, S/o ఖాసిం, వృత్తి: రైతు
511. పి. పెద్దయ్య, S/o పెద్దయ్య, వృత్తి: రైతు
512. బోవ లక్ష్మన్న, S/o బజారి, వృత్తి: రైతు
513. బి. శివ, S/o బజారి, వృత్తి: రైతు
514. బోయ బజారి, S/o యేరర లాచప్ప, వృత్తి: రైతు
515. పి. మౌలాలి, S/o పెద్దయ్య, వృత్తి: రైతు
516. సి. చంద్రన్న, S/o సి. జమ్మన్న, వృత్తి: రైతు
517. బోయ అగ్గి చెన్నయ్య, S/o బోవ అగ్గి సుంకన్న, వృత్తి: రైతు
518. బోయ లింగమ్మ, W/o బోయ సంజన్న, వృత్తి: రైతు
519. బి. అగ్గి శంకరమ్మ, W/o చెన్నయ్య, వృత్తి: రైతు
520. బి. సుంకన్న, S/o చెన్నయ్య, వృత్తి: రైతు
521. ధరం పోగు అడివమ్మ, W/o ధరణి పోగు సుంకన్న, వృత్తి: రైతు
522. ఎడిగ నాగేష్ గౌడ్, S/o ఎడిగ వెంకన్న గౌడ్, వృత్తి: రైతు
523. పి. మౌలాలి, S/o మౌలాలి, వృత్తి: రైతు
524. పి. ఖాసమ్మ, W/o మౌలాలి, వృత్తి: రైతు

ప్రతివాదులు సంఖ్య నెం. 447 నుండి 524 వరకు ఉన్నవారు అందరూ కర్నూలు జిల్లా, గూడూరు మండలం, మల్లాపురం గ్రామ నివాసితులు.

525. కురువ చిన్న సుంకన్న, S/o పిటిషనర్‌కు తెలియదు, వృత్తి: రైతు
526. కురువ శంకర్, S/o పిటిషనర్‌కు తెలియదు, వృత్తి: రైతు
527. గడే లక్ష్మీ దేవి, S/o పిటిషనర్‌కు తెలియదు, వృత్తి: రైతు
528. కురువ వెంకట రాముడు, S/o పిటిషనర్‌కు తెలియదు, వృత్తి: రైతు
529. కురువ రంగవేని, S/o పిటిషనర్‌కు తెలియదు,వృత్తి: రైతు
530. కారగట్ల నరసింహుడు, S/o పిటిషనర్‌కు తెలియదు, వృత్తి: రైతు
531. కురువ అయ్యర్నమ్మ,S/o. పిటిషనర్‌కు తెలియదు, వృత్తి: రైతు
532. కురువ సుశీల, S/o పిటిషనర్‌కు తెలియదు, వృత్తి: రైతు
533. పింజరి మబు బాషా, S/o పిటిషనర్‌కు తెలియదు, వృత్తి: రైతు
534. గడే నాగ సుంకన్న, S/o పిటిషనర్‌కు తెలియదు, వృత్తి: రైతు
535. గడే జనార్దన, S/o పిటిషనర్‌కు తెలియదు, వృత్తి: రైతు
536. ఉప్పారి చిన్న సుంకన్న, S/o పిటిషనర్‌కు తెలియదు, వృత్తి: రైతు
537. తలారి పుష్పావతి, W/o పిటిషనర్‌కు తెలియదు, వృత్తి: రైతు
538. షేక్ ఉసామ్ ఆలమ్, S/o పిటిషనర్‌కు తెలియదు, వృత్తి: రైతు
539. గడే నాగేశ్, S/o పిటిషనర్‌కు తెలియదు, వృత్తి: రైతు
540. జ. సుంకన్న, S/o పిటిషనర్‌కు తెలియదు, వృత్తి: రైతు
541. కురువ చిన్న తిరుపాల్, S/o పిటిషనర్‌కు తెలియదు, వృత్తి: రైతు
542. కురువ మల్లేశ్వరమ్మ, W/o పిటిషనర్‌కు తెలియదు, వృత్తి: రైతు

........ప్రతివాదులు సంఖ్య 525 నుండి 542 వరకు ఉన్నవారు అందరూ కర్నూలు జిల్లా, గూడూరు మండలంలోని పెంచికలపాడు గ్రామ నివాసితులు.

543. కురువ సుధాకర్, S/o కే. సుంకన్న జులకల్లి, వృత్తి: రైతు
544. బోయ శంకర్, S/o బోయ నాగన్న, వృత్తి: రైతు
545. గువ్వలి బీమపల్లి, S/o గువ్వలి యెల్లప్ప, వృత్తి: రైతు
546. బొమ్మిరెడ్డి శ్రీనివాస రెడ్డి, S/o బొమ్మిరెడ్డిగారి వెంకట కృష్ణ రెడ్డి, వృత్తి: రైతు
547. బొమ్మిరెడ్డిగారి వెంకటేశ్వర రెడ్డి, S/o బొమ్మిరెడ్డిగారి వెంకట కృష్ణ రెడ్డి, వృత్తి: రైతు
548. బొమ్మిరెడ్డిగారి వెంకట కృష్ణ రెడ్డి, S/o బొమ్మిరెడ్డిగారి రామి రెడ్డి, వృత్తి: రైతు
549. రెడ్డి గారి రాజా రెడ్డి, S/o రోజరి మహమ్మద్ రెడ్డి, వృత్తి: రైతు
550. లడ్డగిరి పండు రంగ రెడ్డి, S/o లడ్డగిరి నాగి రెడ్డి, వృత్తి: రైతు
551. లడ్డగిరి రకేష్ కుమార్ రెడ్డి, S/o లడ్డగిరి పండు రంగ రెడ్డి, వృత్తి: రైతు
552. లడ్డగిరి రుత్విక్ కుమార్ రెడ్డి, S/o లడ్డగిరి పండు రంగ రెడ్డి, వృత్తి: రైతు
553. లడ్డగిరి శారద, W/o లడ్డగిరి పండు రంగ రెడ్డి, వృత్తి: రైతు
554. కురువ చిన్న లక్ష్మన్న, S/o కురువ కటన్న, వృత్తి: రైతు
555. కురువ వెంకటేశ్వరులు, S/o కురువ చిన్న లక్ష్మన్న, వృత్తి: రైతు
556. కురువ రాముడు, S/o కురువ పెద్ద లక్ష్మన్న, వృత్తి: రైతు
557. కురువ మద్దమ్మ, W/o కురువ పెద్ద లక్ష్మన్న, వృత్తి: రైతు
558. బుమనగరి రంభుపాల్ రెడ్డి, S/o బుమనగరి వెంకటరామి రెడ్డి, వృత్తి: రైతు
559. కురువ వీరేష్, S/o కురువ సుంకన్న, వృత్తి: రైతు
560. కురువ చిన్న వెంకన్న, S/o కె. పెద్ద నీలప్ప, వృత్తి: రైతు
561. గువ్వలి బొజ్జప్ప నాయుడు, S/o గ. వెంకటేశ్వరులు, వృత్తి: రైతు
562. గువ్వలి వెంకటేశ్వరులు, S/o గ. రామచంద్రుడు, వృత్తి: రైతు
563. ఉల్చల క్రియేశ్వర రెడ్డి, S/o ఉల్చల తిమ్మా రెడ్డి, వృత్తి: రైతు
564. ఉల్చల వెంకటేశ్వర రెడ్డి, S/o ఉల్చల తిమ్మా రెడ్డి, వృత్తి: రైతు
565. ఉల్చల జయ రామిరెడ్డి, S/o ఉల్చల కేశవ రెడ్డి, వృత్తి: రైతు
566. ఉల్చల శారద, W/o ఉల్చల జయ రామిరెడ్డి, వృత్తి: రైతు
567. ఉల్చల సులోచనమ్మ, W/o ఉల్చల రఘునాథ్ రెడ్డి, వృత్తి: రైతు
568. ఎం. చిన్న మల్లేశ్, S/o లింగన్న, వృత్తి: రైతు
569. కురువ లక్ష్మి, S/o కురువ రాముడు, వృత్తి: రైతు
570. ఉల్చల రవిప్రకాశ్ రెడ్డి, S/o ఉల్చల కోదండరామిరెడ్డి, వృత్తి: రైతు
571. చకలి పెద్ద లక్ష్మన్న, S/o చకలి అంజనేయులు, వృత్తి: రైతు
572. కురువ చిన్న దుబ్బన్న, S/o కురువ రోణెన్నా, వృత్తి: రైతు
573. కురువ రామాంజనేయులు, S/o కురువ మద్దిలేటి, వృత్తి: రైతు
574. కురువ మద్దిలేటి, S/o కురువ హనుమంతు, వృత్తి: రైతు
575. పాచర్ల భీమిరెడ్డి, S/o పాచర్ల సీతె రామిరెడ్డి, వృత్తి: రైతు
576. పింజరి ఖాజన్న ఖాజన్న, S/o మబ్బుహుస్సేన్, వృత్తి: రైతు
577. ఉల్చల జయలక్ష్మి, S/o ఉల్చల రామిరెడ్డి, వృత్తి: రైతు
578. కురువ బజారి, S/o కురువ చిన్న పాపన్న, వృత్తి: రైతు
579. పంచ్లింగాల పార్ధసారథి రెడ్డి, S/o పంచ్లింగాల ఈశ్వర్ రెడ్డి, వృత్తి: రైతు
580. పింజరి మిన్నెల్లా, S/o పింజరి దస్తగిరి, వృత్తి: రైతు
581. పింజరి దస్తగిరి, S/o పింజరి అయ్యన్న, వృత్తి: రైతు
582. గువ్వలి కేశవులు స్వామి, S/o గువ్వలి పెద్దయ్య, వృత్తి: రైతు
583. గువ్వలి రామాంజనేయులు, S/o గువ్వలి రాముడు, వృత్తి: రైతు
584. డి. రామకృష్ణ, S/o డి. నాగన్న, వృత్తి: రైతు
585. గువ్వలి రామాంజనేయులు, S/o గువ్వలి పెద్దయ్య, వృత్తి: రైతు
586. బోయా కృష్ణలాల్, S/o బయ్యా నాగన్న, వృత్తి: రైతు
587. బోయా హనుమంతు, S/o సోయా నాగన్న, వృత్తి: రైతు
588. రెడ్డి రామచంద్ర రెడ్డి, S/o రెడ్డి నారాయణ రెడ్డి, వృత్తి: రైతు
589. బోయా సుభద్రమ్మ, W/o బోయా లక్ష్మన్న, వృత్తి: రైతు
590. ఉల్చల వెంకట రామిరెడ్డి, S/o ఉ. నడిపి వెంకటేశ్వర రెడ్డి, వృత్తి: రైతు

.......ప్రతివాదులు సంఖ్య. 543 to 590 జులకల్లు గ్రామం, గూడూరు మండలం, కర్నూలు జిల్లా.

591. కురువ అనిల్, S/o. కురువ పెద్ద మిన్నెల్ల, వృత్తి: రైతు
592. కురువ వెంకటేశ్వర్లు, S/o. కురువ రాముడు, వృత్తి: రైతు
593. లడ్డగిరి చిన్న రంగారెడ్డి, S/o. లడ్డగిరి నాగిరెడ్డి, వృత్తి: రైతు
594. మాల చిన్న బజారి, S/o. మాల చిన్న అంజనయ్య, వృత్తి: రైతు
595. చకాలి చిన్న బజారి, S/o. చకాలి సుంకన్న, వృత్తి: రైతు
596. కురువ వీరేశ్, S/o. కురువ సుంకన్న, వృత్తి: రైతు
597. కురువ సుంకన్న, S/o. కురువ బజారి, వృత్తి: రైతు
598. లడ్డగిరి రఘునాథ్ రెడ్డి, S/o. లడ్డగిరి పెద్ద రంగారెడ్డి, వృత్తి: రైతు
599. లడ్డగిరి నాగేశ్వర్ రెడ్డి, S/o. లడ్డగిరి పెద్ద రంగారెడ్డి, వృత్తి: రైతు
600. కురువ బజారి, S/o. కురువ గోపాల్, వృత్తి: రైతు
601. కురువ మాలప్ప, S/o. కురువ గోపాల్, వృత్తి: రైతు
602. కల్లపారి లక్ష్మికాంత్ రెడ్డి, S/o. కల్లపారి భగవంత రెడ్డి, వృత్తి: రైతు
603. కురువ వెంకటేశ్వర్లు, S/o. కురువ చిన్న లక్ష్మన్న, వృత్తి: రైతు
604. కురువ అంజనేయులు,S/o.కురువ ఎల్లప్ప, వృత్తి: రైతు
605. చకాలి మద్దిలేటి, S/o. చకాలి రామన్న, వృత్తి: రైతు
606. లడ్డగిరి పాండురంగ రెడ్డి,S/o.లడ్డగిరి నాగిరెడ్డి,వృత్తి: రైతు
607. బోయ హనుమంతు, S/o.బోయఈశ్వరన్న,వృత్తి: రైతు
608. బోయ చంద్రశేఖర్, S/o. సోయ ఈశ్వరన్న, వృత్తి: రైతు
609. సోయ నాగరాజు, S/o. సోయ ఈశ్వరన్న, వృత్తి: రైతు
610. బోవా సోమేశ్వరమ్మ,W/o.బోయ ఈశ్వరన్న,వృత్తి: రైతు
611. కురువ మాలప్ప, S/o. కురువ గోపాల్, వృత్తి: రైతు
612. కురువ చిన్న డబ్బన్న, S/o. కురువ రోగెన్న, వృత్తి: రైతు
613. కురువ ప్రత్యమ్మ, W/o. కురువ చిన్న డబ్బన్న, వృత్తి: రైతు
614. చకాలి పెద్ద లక్ష్మన్న, S/o. చకాలి అంజనేయులు, వృత్తి: రైతు
615. కురువ వెంకటరాముడు, S/o. కురువ నడిపి లక్ష్మన్న, వృత్తి: రైతు
616. కురువ రాముడు, S/o. కురువ పెద్ద లక్ష్మన్న, వృత్తి: రైతు
617. చకాలి హరికృష్ణ, S/o. చకాలి పెద్ద అలిసావు, వృత్తి: రైతు
618. చకాలి మహేశ్, S/o. చకాలి పెద్ద అలిసావు, వృత్తి: రైతు
619. చకాలి శివ, S/o. చకాలి పెద్ద అలిసావు, వృత్తి: రైతు
620. కురువ బజారి, S/o. కురువ చిన్న పాపన్న, వృత్తి: రైతు
621. కురువ వెంకటేశ్వర్లు, S/o. కురువ పెద్ద పాపన్న, వృత్తి: రైతు
622. గువ్వల పెద్దయ్య, S/o. గువ్వల రామచంద్రుడు, వృత్తి: రైతు
623. ఉల్చల జగదీశ్వర రెడ్డి, S/o. ఉల్చల వెంకటేశ్వర రెడ్డి, వృత్తి: రైతు
624. ఉల్చల వెంకటరామిరెడ్డి, S/o. ఉల్చల వెంకటేశ్వర రెడ్డి, వృత్తి: రైతు
625. కురువ వీరేశ్, S/o. కురువ చిన్న రాముడు, వృత్తి: రైతు
626. కురువ హనుమంతు, S/o. కురువ చిన్న రాముడు, వృత్తి: రైతు
627. కురువ చిన్న రాముడు, S/o. కురువ మారెప్ప, వృత్తి: రైతు
628. కురువ సుంకన్న, S/o. కురువ పెద్ద లక్ష్మన్న, వృత్తి: రైతు

..........ప్రతివాదులు సంఖ్య. 591 నుండి 628 వరకు ఉన్నవారు అందరూ కర్నూలు జిల్లా, గూడూరు మండలంలోని పొన్నకల్లు గ్రామ నివాసితులు.

629. యూ పద్మావతి, W/o U కాసిమన్నా, వృత్తి: రైతు
630. పి కాసిమన్నా, S/o బడెషెబ్, వృత్తి: రైతు
631. పి చిన్న కాసిమన్నా, S/o పకీరా, వృత్తి: రైతు
632. పింజరి బడేబి, S/o పింజరి పెద్దయ్య, వృత్తి: రైతు
633. యూ తికయ్య, S/o ఎర్రకాసిమన్నా, వృత్తి: రైతు
634. ఉప్పరి మస్తాన్, S/o యూ ఎర్రకాసిమన్నా, వృత్తి: రైతు
635. కె సాయి అనుదీప్, S/o కె మల్లప్ప, వృత్తి: రైతు
636. యూ రాములమ్మ, W/o U పెద్ద తిమ్మప్ప, వృత్తి: రైతు
637. కె లక్ష్మన్నా, S/o యెరన్నా, వృత్తి: రైతు
638. కె పద్మావతి, W/o కె కృష్ణా, వృత్తి: రైతు
639. కె ఈనుటోపాల్, S/o కె పెద్ద గోపాల్, వృత్తి: రైతు
640. యూ పెద్ద నరసింలు, S/o యూ తిమ్మప్ప, వృత్తి: రైతు
641. యూ తిమ్మప్ప, S/o యూ వెంకటన్నా, వృత్తి: రైతు
642. పి పెద్ద ఆసన్, S/o పి దస్తగిరి, వృత్తి: రైతు
643. ఏ భరనంద రెడ్డి, S/o ఏ గిద్దా రెడ్డి, వృత్తి: రైతు
644. బి లక్ష్మీదేవి, S/o మద్దిలేటి, వృత్తి: రైతు
645. పి కాసిం వాలి, S/o పి నడిపి కాసిమన్నా, వృత్తి: రైతు
646. పి కాసిం వాలి, S/o పి నడిపి కాసిమన్నా, వృత్తి: రైతు
647. యల్లమ్మ, W/o చంద్రశేఖర్, వృత్తి: రైతు
648. కె నాగన్నా, S/o కె రామన్నా, వృత్తి: రైతు
649. యూ వెంకటన్నా, S/o యూ అయ్యన్నా, వృత్తి: రైతు
650. యూ వెంకటేశ్వరమ్మ, W/o U తిమ్మప్ప, వృత్తి: రైతు
651. ఏ కర్నాకరెడ్డి, S/o మల్లా రెడ్డి, వృత్తి: రైతు
652. బి అయ్యమ్మ, W/o ఎన్ గిడయ్య, వృత్తి: రైతు
653. సుంకులమ్మ, W/o పెద్ద కాసిమన్నా, వృత్తి: రైతు
654. యూ పెద్ద కాసిమన్నా, S/o తిప్పన్నా, వృత్తి: రైతు
655. సి పెద్ద అలిసావు, S/o సి ఇటమరి, వృత్తి: రైతు
656. బి ఈశ్వరన్నా, S/o నాగన్నా, వృత్తి: రైతు
657. ఏ లక్ష్మికాంత్ రెడ్డి, S/o పెద్ద రెడ్డి, వృత్తి: రైతు
658. బి శంకర్, S/o బి నాగన్నా, వృత్తి: రైతు
659. కె రంగమ్మ, W/o కె చిన్న గోపాల్, వృత్తి: రైతు
660. ఐ కె వెంకటేశ్, S/o ఐ కె నడిపి హనుమంతు, వృత్తి: రైతు
661. టీ సర్మయ్యసులు, S/o టీ పాపన్నా, వృత్తి: రైతు
662. కె రాణి, S/o కె సుబాష్ చంద్రబోస్, వృత్తి: రైతు
663. పీ మౌలాలి, S/o పీ పెద్దయ్య, వృత్తి: రైతు
664. బి సోమేశ్వరమ్మ, S/o బి ఈశ్వరన్నా, వృత్తి: రైతు
665. కె హనుమానియా, S/o కె లక్ష్మన్నా, వృత్తి: రైతు
666. కె సుబ్మాంద్రబోస్, S/o కె సుంకన్నా, వృత్తి: రైతు
667. కె దస్తగిరమ్మ, W/o సుంకన్నా, వృత్తి: రైతు
668. కె పెద్ద రాముడు, S/o కె సుంకన్నా, వృత్తి: రైతు
669. కె హనుమక్క, S/o కె రంగన్నా, వృత్తి: రైతు
670. కె రంగన్నా, S/o కె లక్ష్మన్నా, వృత్తి: రైతు
671. కె మహేశ్వరి, S/o కె పెద్ద రాముడు, వృత్తి: రైతు
672. ఎస్ రాంభూపాల్ రెడ్డి, S/o సుంకి రెడ్డి, వృత్తి: రైతు
673. ఏ భాస్కర్ రెడ్డి, S/o ఏ.పి. మల్లా రెడ్డి, వృత్తి: రైతు
674. కాసమ్మా, W/o కె లక్ష్మన్నా, వృత్తి: రైతు
675. ఎం రాజశేఖర్ రెడ్డి, S/o ఎం సుంకి రెడ్డి, వృత్తి: రైతు
676. ఎం శేషి రెడ్డి, S/o ఎం సుంకి రెడ్డి, వృత్తి: రైతు
677. ఏ దేవమ్మ, W/o మల్లా రెడ్డి, వృత్తి: రైతు
678. ఎస్ రాంభూపాల్ రెడ్డి, S/o సుంకి రెడ్డి, వృత్తి: రైతు
679. ఎస్ లలితమ్మ, W/o రాంభూపాల్ రెడ్డి, వృత్తి: రైతు
680. ఎం రాజశేఖర్ రెడ్డి, S/o సుంకి రెడ్డి, వృత్తి: రైతు
681. ఎం శేషి రెడ్డి, S/o సుంకి రెడ్డి, వృత్తి: రైతు
682. కె ఈశ్వరయ్య, S/o కె పాపన్నా, వృత్తి: రైతు
683. కె శ్రీనివాసులు, S/o పెద్ద తిమ్మప్ప, వృత్తి: రైతు
684. యూ పెద్ద కాసిమన్నా, S/o కాసిమన్నా, వృత్తి: రైతు
685. యూ లక్ష్మీదేవి, S/o ఎర్ర కాసిమన్నా, వృత్తి: రైతు

ప్రతివాదులు సంఖ్య 629 నుండి 685 వరకు అంతా గూడూరు మండలం, కర్నూలు జిల్లా లోని ఆర్. ఖానాపురం గ్రామ నివాసితులు.

<u>సమ్మన్ల ప్రత్యామ్నాయ విధానం</u>

<u>ప్రతివాదులు సంఖ్య 6 నుండి 685 వరకు – పత్రిక ప్రకటన ద్వారా</u> **గమనించగలరు:** ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరిలోని చైర్‌పర్సన్ ద్వారా ప్రాతినిధ్యం వహించబడిన, ఆంధ్రప్రదేశ్ పత్తి విత్తనాల (సరఫరా, పంపిణీ, అమ్మకం మరియు అమ్మకపు ధర నిర్ధారణ) నియంత్రణ చట్టం, 2007 క్రింద అప్పీల్ అథారిటీ జారీ చేసిన ఉత్తర్వును సవాల్ చేస్తూ, పిటిషనర్ గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, అమరావతిలో Writ Petition No.2306 of 2025ను దాఖలు చేసినది.

మీరు, ప్రతివాదులు సంఖ్య 6 నుండి 685 వరకు, 14.07.2025 న గౌరవ హైకోర్టు ఆంధ్రప్రదేశ్, అమరావతిలో ప్రత్యక్షంగా లేదా అధికారపూర్వకంగా నియమించబడిన న్యాయవాది ద్వారా హాజరుకావలెను. మీరు తెలిపిన తేదీన కోర్టులో హాజరుకాలేకపోతే, ఈ వ్యాజ్యాన్ని మీకు మరో నోటీసు లేకుండానే ఎక్స్‌పార్టీగా విచారించి తీర్పు ఇవ్వబడుతుంది.

(కోర్టు ఆదేశానుసారంగా)
పిటిషనర్ తరఫు న్యాయవాది
తాతిరెడ్డి అశోక్ శ్రీవాస్తవ
అమరావతి.

జిల్లా సమగ్రాభివృద్ధికి నడుం బిగించాలి

- ప్రాజెక్టులు, పరిశ్రమలు, ఉపాధితోనే అభివృద్ధి - ప్రజాశక్తి రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రజాశక్తి మేనేజర్ నరసింహా

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రాజెక్టులు, పరిశ్రమలు, ఉపాధితోనే జిల్లా అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ప్రజాశక్తి 45వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలులోని పింగళి సూరన తెలుగుతోటలో ప్రజాశక్తి జనరల్ మేనేజర్ టి.జనరసింహ అధ్యక్షతన జిల్లా సమగ్రాభివృద్ధిపై శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తమ సలహాలను, అభిప్రాయాలను తెలియజేశారు...



పాలకుల్లో చిత్తశుద్ధి అవసరం

- ఆర్థిక వేత్త మన్సూర్ రెహమాన్

జిల్లా అభివృద్ధి చెందాలంటే పాలకుల్లో చిత్తశుద్ధి అవసరం. అనేక ఏళ్లుగా జిల్లా అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైంది. దేశ చరిత్రలో జిల్లాకు ఎంతో ఘనత ఉంది. అమెరికాలో ఓ రాష్ట్ర స్థాయి విస్తీర్ణత కలిగిన జిల్లా మనది. మూడవ అతిపెద్ద జనాభా కలిగిన జిల్లాగా ఒకప్పుడు ప్రఖ్యాతి. ఇప్పుడు ఆ గ్రాఫ్ కిందికి పడిపోయింది. అభివృద్ధి ప్రధానంగా రాజకీయం, కార్యనిర్వాహక వర్గం, ప్రజల చైతన్యం మీద ఆధారపడి ఉంటుంది. 2014లో కర్నూలు స్మార్ట్ సిటీ హోదా అవకాశాన్ని కోల్పోయింది. మనకన్నా వెనుకబడిన జిల్లాలు దాన్ని పొందాయి. ఇది కేవలం మన పాలకుల అధికారుల వైఫల్యం మాత్రమే. అది సాధించి ఉంటే మహానగరంగా కర్నూలు నిలిచేది. జిల్లాలో గ్రానైట్ సహా ఇతర అనేక సహజ వనరులు ఉన్నాయి. వాటి ఎగుమతికి ప్రభుత్వాలు ప్రత్యేక పాలసీలను ఏర్పాటు చేయాలి. వెనకబడిన జిల్లాలకు నిధులను తెచ్చుకోవడంలో జిల్లా వెనుకబడింది. జిల్లాలో ప్రత్యేకంగా పండే వాము పంటకు అనుబంధ పరిశ్రమలు, మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి. అభివృద్ధికి అవకాశాలు అభిలషణీయ స్థాయిలో ఉన్నాయి.



విద్య అత్యంత ప్రాధానమైన్నది

- జి.పుల్లయ్య, ప్రయివేటు పాఠశాల యాజమాన్యాల గౌరవాధ్యక్షులు.

కర్నూలు ఉమ్మడి జిల్లా విడిపోయి అభివృద్ధిలో మరింత వెనుక బాటుకు గురైంది. సాగునీటి వనరులన్నీ నంద్యాల జిల్లాకు వెళ్లాయి. అందులోనూ జిల్లా పశ్చిమ ప్రాంత అభివృద్ధి మరింత దిగజారి పోయింది. అభివృద్ధిలో విద్య అత్యంత ప్రాధాన్యమైనది. ఏడాదిలో 7, 8 నెలలు పాఠశాలలకు విద్యార్థులు వలస బాట పడుతున్నారు. అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల అవకాశాలు జిల్లాలో ఉన్నాయి. వ్యవసాయం పరిశ్రమలు మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం దృష్టి సారించాలి. సోలార్ విద్యుత్తు పరిశ్రమ కోసం జిల్లా ప్రజలు త్యాగం చేశారు. విద్యుత్తు బిల్లులో జిల్లా ప్రజలకు రాయితీ కల్పించాలి.



రాజకీయాలకు అతీతంగా పోరాడాలి

- డి.గౌస్ దేశాయ్, సిపిఎం జిల్లా కార్యదర్శి

జిల్లా అభివృద్ధి చెందాలంటే పాలకుల్లో చిత్తశుద్ధి అవసరం ఎంతో ఉంది. రాష్ట్రం విడిపోయి దశాబ్ద కాలం గడిచినా రాజధానికి కనీసం రైలు సౌకర్యం లేకపోవడం జిల్లా ప్రజల దౌర్భాగ్యం. జిల్లా అభివృద్ధి చెందాలంటే ఇరిగేషన్, ఇండస్ట్రీస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి అత్యంత ప్రధానమైనది. 8 అడుగుల ఆనకట్ట నిర్మిస్తే ఆర్డీఎస్ పూర్తవుతుంది. గ్రావిటీతో నీళ్లు అందించవచ్చు. మేలగనూరు వరద నీళ్లకు కాలువ తవ్వితే కౌతాళం నుంచి ఆత్మకూరు వరకు నీళ్లు అందించవచ్చు. గుండ్రేవుల రిజర్వాయర్‌ను పూర్తిచేస్తే 20 టీఎంసీలతో ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంది. గతంలో మార్చిలో ప్రారంభమయ్యే వలసలు సెప్టెంబర్ నుంచే మొదలవుతున్నాయి. బనకచర్ల ప్రాజెక్టు చర్చతో రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులను ప్రస్తావన మూలకు చేరింది. జిల్లా అభివృద్ధిపై రాజకీయాలకు, సిద్ధాంతాలకు అతీతంగా పోరాడాలి.



చుట్టూ నీళ్లున్నా వినియోగించుకోలేని స్థితి

- జి.రామకృష్ణ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి.

కర్నూలు జిల్లా ద్వీపకల్పం లాంటిది. జిల్లా చుట్టూ నీళ్లు ఉన్నప్పటికీ వాటిని సమర్థవంతంగా వినియోగించుకునే నీటిపారుదల విధానం లేదు. ఇది కేవలం పాలకుల నిర్లక్ష్యం మాత్రమే. పంటలు లేక వలసలతో ఊళ్ళు ఖాళీ అవుతున్నాయి. వలసలు నివారించాలంటే వ్యవసాయ రంగం పరిశ్రమలు అభివృద్ధి చెందాలి. ఉపాధి రహిత పరిశ్రమలకు రైతులు భూములు త్యాగం చేశారు. స్థానికులకు 80 శాతం ఉద్యోగాలు ఇస్తామని చెప్పి బయటి వ్యక్తులకు ఉద్యోగాలు ఇస్తున్నారు. రైతులు రోడ్డున పడ్డారు.



మద్యం నియంత్రణకు కృషి చేయాలి

- ఎన్.అలివేలు, ఐద్వా జిల్లా కార్యదర్శి

గుక్కెడు తాగునీటి కోసం ఆలూరు, పెద్దపాడు లాంటి చోట్ల తాగునీటి కోసం మహిళలు అవస్థలు పడాల్సి వస్తోంది. ప్రభుత్వం మద్యాన్ని ఏరులై పారిస్తోంది. మద్యం నియంత్రించడానికి ప్రభుత్వం కృషి చేయాలి. మహిళలపై అత్యాచారాలను అరికట్టాలి.



యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

- వై నగేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

రాష్ట్రంలో 52 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నట్లు ప్రభుత్వ సర్వేలే తేల్చి చెప్పాయి. పదవ తరగతి చదివిన నాలుగు లక్షల మంది విద్యార్థులు ఖాళీగా ఉన్నారు. వారి చదువులకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.



ప్రాజెక్టుల నిర్మాణంపై దృష్టి సారించాలి

- హర్ష, కర్నూలు ప్రగతి సమితి.

కర్నూలు వ్యవసాయ ఆధారిత జిల్లాగా ఉంది. వ్యవసాయానికి ఆధారం ప్రాజెక్టులు. జిల్లాలో గుండ్రేవుల, వేదవతి, ఆర్డీఎస్ వంటి ప్రాజెక్టులు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్నాయి. పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. కొద్ది రోజుల కిందట జిల్లాలో ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఆదుకునే నాథుడు కరువయ్యారు.



హామీలకే పరిమితం

- గడిగే ప్రసాద్, క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు

పాలకులు గత అనేక ఏళ్లుగా అనేక హామీలు ఇస్తున్నారు. అవి హామీలుగానే ఉంటున్నాయి. హైకోర్టు బెంచ్ అన్నారు. కనీసం బెంచ్ లేదు..కుర్చీ లేదు. జిల్లాలో ఉన్న ఒక్క ప్రభుత్వ వ్యవసాయ కళాశాల జిల్లా విభజనలో కోల్పోయింది.



మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి

- అక్తర్ హుస్సేన్, ఆటోమొబైల్ రంగ నిపుణులు.

జిల్లాలో కేవలం పరిశ్రమలకు స్థాపిస్తూనే సరిపోదు వాటి ఉత్పత్తులకు అవసరమైన మార్కెటింగ్ అవకాశాలను కూడా ప్రభుత్వం కల్పించాలి. లేదంటే పరిశ్రమలు నిలబడే అవకాశం ఉండదు. ఈ కారణంగా ఎన్నో పరిశ్రమలు మూతపడ్డాయి.



ప్రజలు ప్రశ్నించినప్పుడే ప్రగతి సాధ్యం

- అరుణ్ కుమార్, బిఎస్‌పి జిల్లా నాయకులు.

ప్రజా ప్రతినిధులు పాలకులు స్వార్థపూరితంగా వ్యవహరిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి అభివృద్ధికి ఆటంకంగా మారుతుంది. ప్రజలు ప్రశ్నించినప్పుడే ప్రగతి సాధ్యం అవుతుంది.



ప్రజాప్రతినిధులు అనుకుంటేనే అభివృద్ధి

- షరీఫ్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి

ఏ పార్టీలు అధికారంలో ఉన్నా జిల్లాలోని ప్రజాప్రతినిధులు అనుకుంటే అభివృద్ధి సాధ్యం అవుతుంది. మొదట కర్నూలు అభివృద్ధి, జిల్లా అభివృద్ధి తరువాత రాష్ట్రాభివృద్ధి గురించి ఆలోచించాలి. జిల్లా అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఏడాది పూర్తయినా కనీసం బెంచ్ లేదు..కుర్చీ కూడా లేదు. ప్రజలకు ఉచితాలు ఇవ్వడం మానేయాలి. విద్య, వైద్యానికి సంబంధించిన వాటిని మాత్రమే ఇవ్వాలి.



అభివృద్ధి, సాధికారత, ఉపాధిపై ప్రభుత్వం దృష్టి

- వాహిద్ హుస్సేన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి

రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సాధికారత ఉపాధిపై దృష్టి సారిస్తోంది. జిల్లాలో ఉపాధి అవకాశాలు బోలెడన్ని ఉన్నాయి. అందుకు కావాల్సిన సమాచారం ప్రభుత్వానికి చేరాల్సి ఉంది. అలాంటి సమాచారం ఉంటే సమాచారాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాం. గతంలో యుటిలిటీ సర్టిఫికెట్ సమర్పించకపోవడం వల్ల రాష్ట్రంలో రూ.11 వేల కోట్లు నిధులు మగ్గిపోయాయి. ఆలూరులో క్వాలిటీ జీన్స్ తయారీ పరిశ్రమ, పత్తికొండ, అనంతపురంలో పల్లీలకు అనుబంధంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, ఎమ్మిగనూరులో టెక్స్టైల్స్, తడకనపల్లి పాలకోవాకు, మార్కెటింగ్ తంగడంచలో సీడ్ ఫామ్ వంటి పరిశ్రమలు ఏర్పాటుకు అనుకూల అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఉపాధి ఫలాలు యువత కందేలా కృషి చేస్తాం. అందరూ అభిప్రాయాలు తెలిపితే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం.



రైతులను ఆదుకోవాలి

- పోతుల శేఖర్, మత్స్య శాఖ డైరెక్టర్

రాష్ట్రంలో జిల్లా రైతు ఆత్మహత్యల్లో రెండవ స్థానంలో నిలిచింది. వ్యవసాయ రంగంలో రైతులకు ఎదురవు తున్న కష్టాలే కారణం. వాటిని నివారించాలి. రైతులను ఆదుకోవాలి.



ప్రజలకు చైతన్యం అవసరం

- కృష్ణ యాదవ్, సర్పంచుల సంఘం నాయకులు.

అభివృద్ధి సాధించాలంటే ప్రజల్లో చైతన్యం పెరగాలి. ప్రజలు ప్రశ్నించినప్పుడే ప్రభుత్వాలలో కదలిక వస్తుంది. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కలిసికట్టుగా ముందుకు సాగాలి.



టెక్నికల్ స్కిల్స్ పెంచాలి

- డాక్టర్ నాగస్వామి నాయక్, ఒకేషనల్ కాలేజీ ప్రిన్సిపల్.

ఒకేషనల్ విద్యతో ప్లాస్టిక్ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ వంటి కొత్త కోర్సులు ప్రవేశపెట్టాలి. ఇంటర్ స్థాయిలోనే టెక్నికల్ స్కిల్స్ పెంచి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలి. ఉద్యోగాలు వచ్చే పరిశ్రమలను ఏర్పాటు చేయాలి. జిల్లాలో వలసల కారణంగా విద్యార్థులు చదువును ఆపేస్తున్నారు. వారికి ఉపాధి కల్పించాలంటే ఒకేషనల్ కోర్సులతోనే అది సాధ్యం అవుతుంది.

ఇన్‌ఛార్జీ లేకుండా సమావేశాలా..?

- వీరభద్ర గౌడ్ గ్రూపు ఆందోళన - తిక్కారెడ్డితో వాగ్వాదం



తిక్కారెడ్డితో వాగ్వాదానికి దిగిన గౌడ్ గ్రూపు

ప్రజాశక్తి - ఆస్పరి

టిడిపి మండల కార్యకర్తల సమావేశాన్ని నియోజకవర్గ ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్ లేకుండా ఎలా నిర్వహిస్తారని గౌడ్ గ్రూపు ఆందోళన చేపట్టారు. శనివారం ఆస్పరిలోని మురళీ రెడ్డి కల్యాణ మండపంలో టిడిపి సమావేశం నిర్వహించారు. ఆర్‌టిసి ఛైర్మన్ పూల నాగరాజు, ఎంపీ బస్తిపాటి నాగరాజు, వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ హాజరయ్యారు. తమ నాయకుడు లేకుండా ఎలా సమావేశం నిర్వహిస్తారని టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డిని టిడిపి నాయకులు సంజప్ప, సతీష్ కుమార్, మండల కార్యదర్శి శేషాద్రి నాయుడు, యుగంధర్, సాయిబాబా, వెంకటేష్ నిలదీశారు. ఆలూరులో గ్రూపు విభేదాలు లేకుండా సరిదిద్దడానికే అధిష్టానం ప్రోగ్రాం కో ఆర్డినేటర్లను నియమించిందని, అందులో భాగంగా వచ్చామని తిక్కారెడ్డి తెలిపారు. 'కూర్చొని మాట్లాడదాం' అని చెప్పినా వినకుండా వాగ్వాదానికి దిగారు. పోలీసులు కలుగజేసుకుని గౌడ్ గ్రూపును సమావేశం నుంచి బయటికి తీసుకెళ్లారు. పరిస్థితి సద్దుమణగడంతో సమావేశాన్ని కొనసాగించారు. అనంతరం త్రీ మాన్ కమిటీ సభ్యులు వీరభద్ర గౌడ్ గ్రూపును ఒక గదిలోకి పిలిపించుకొని మాట్లాడారు. సొసైటీ మాజీ డైరెక్టర్ కృష్ణ, మాజీ ఎంపిపి వెంకటేష్, సొసైటీ మాజీ ఛైర్మన్ నౌనేపాటి చౌదరి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ షాలి సాబ్, మాజీ మండల కన్వీనర్లు ఎస్.తిమ్మన్న, శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసిలు నరసప్ప, రహీంతుల్లా, నాయకులు నర్సిరెడ్డి, వెంకటేష్, మధు, చౌదరి, రాజ్‌కుమార్, మల్లి, వరదరాజులు, రంగ నాథ్ పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి : టిడిపి

ప్రజాశక్తి - ఆదోని



తిక్కారెడ్డితో ఉన్న భూపాల్ చౌదరి

నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు సారథ్యంలో నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేస్తామని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి తెలిపారు. శనివారం ఆలూరు పర్యటనకు వెళ్తున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు, టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి, కడప ఆర్‌టిసి రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజును కలిశారు. ఈ సందర్భంగా భూపాల్ చౌదరి మాట్లాడారు. వైసిపి హయాంలో ఎన్నో ఇబ్బందులు పడుతూ కేసులు ఎదుర్కొంటూ ఎందరో నాయకులు, కార్యకర్తలు టిడిపికి అండగా నిలిచారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా అనుకున్న స్థాయిలో జరగడం లేదన్న అయోమయంలో కార్యకర్తలు ఉన్నారని చెప్పారు. త్వరలోనే సమస్యలు తీరుతాయని, అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని తిక్కారెడ్డి హామీ ఇచ్చారు. నాయకులు మారుతి నాయుడు, బసాపురం వెంకటేష్, వెంకన్నపేట మల్లికార్జున ఉన్నారు.

మద్యం అక్రమ తరలింపుపై నిఘా : సిఐ

ప్రజాశక్తి - ఆదోని



మద్యం, వాహనాన్ని చూపుతున్న పోలీసులు

కర్ణాటక మద్యం తరలించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి కట్టడికి చర్యలు తీసుకుంటున్నామని ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ సైదుల్ తెలిపారు. తనిఖీల్లో పట్టుబడిన మద్యం, వాహనాన్ని శనివారం స్టేషన్‌లో మీడియా ముందు ప్రవేశపెట్టారు. సిఐ సైదుల్, కర్నూలు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి చెందిన ఇన్‌స్పెక్టర్ ఎన్.సుభాషిణి నేతృత్వం దాడులు చేపట్టారు. ఆదోనిలోని సిరిగుప్ప క్రాస్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎపి 26 ఎఎఫ్ 0379 నెంబర్ గల టాటా ఇండికా విస్టా కారులో అక్రమంగా తరలిస్తున్న 14 కేసుల ఒరిజినల్ ఛాయిస్ విస్కీని స్వాధీనం చేసుకున్నారు. ఆదోనికి చెందిన మల్లికార్జున, బోయ హరిశ్చంద్రను అదుపులోకి తీసుకున్నారు. ఈ మద్యం వాల్మీకి నగర్‌కు చెందిన నాగిరెడ్డికి సంబంధించిందని తెలిపారు. అతన్ని 3వ నిందితునిగా కేసు నమోదు చేశామన్నారు. మద్యం, వాహనాన్ని స్టేషన్‌కు తరలించామని తెలిపారు. నిందితులను న్యాయస్థానంలో హాజరు పరిచామన్నారు.

గ్రామాల్లో మొహర్రం వేడుకలు బంద్ : సిఐ

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని గుడిమిరాళ్ల, గుండ్లకొండ, మాదాపురం గ్రామాల్లో మొహర్రం వేడుకలను నిలిపివేసినట్లు సిఐ వంశీనాథ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. ఆయా గ్రామాల్లో రెండు సామాజిక వర్గాల మధ్య వివాదాలు నెలకొనడంతో ముందు జాగ్రత్తగా జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మొహర్రం వేడుకలను నిలిపివేసినట్లు పేర్కొన్నారు.

మెగా పేరెంట్స్ సమావేశం విజయవంతం కావాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈ నెల 10న జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం విజయవంతం అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జిల్లా విద్యాశాఖ ఉన్నత అధికారులతో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశంపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. 10న నిర్వహించే మెగా పేరెంట్స్ టీచర్ సమావేశాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎలాంటి అవంతరాలు లేకుండా జరిగేలా చూడాలన్నారు.

7న కలెక్టరేట్లో గ్రీవెన్స్

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

ఈనెల 7వ తేదీన కలెక్టరేట్లో ప్రజా సమస్యలు పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి రంజిత్‌బాష శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కలెక్టరేట్లోనే సునయన ఆడిటోరియంలో జరిగే ఈ కార్యక్రమానికి నేరుగా బాధితులు వచ్చి తమసమస్యలను విన్నవించుకోవాలని కోరారు.

ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని మాధవరం గ్రామంలో తలారి బోయ లక్ష్మి (31) శనివారం ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు మాధవరం ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. తలారి బోయ లక్ష్మి గత కొంత కాలంగా అనారోగ్య కారణాలతో జీవితం మీద విరక్తి చెంది ఇంట్లో ఫ్యాన్‌కు ఉచేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతురాలి అన్న బిఎన్.భీమరాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

'వాడవాడలా జెండావిష్కరణ'

ప్రజాశక్తి - ఆదోని

ఈనెల 7న ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వాడవాడలా జెండా ఆవిష్కరణ ఉంటుందని పట్టణ కన్వీనర్ వన్నెల మణికంఠ, కో కన్వీనర్ దత్తు తెలిపారు. శనివారం పట్టణంలోని న్యూ గాంధీనగర్‌లో ఎంఆర్‌పిఎస్ జెండా కట్టకు భూమి పూజ చేశారు. మండల ఇన్‌ఛార్జీ పిఎస్.వీరేష్, నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బండారి గిడ్డయ్య, పట్టణ ఇన్‌ఛార్జీ మాదాస్ జగన్ హాజరయ్యారు. విజయ్, చిన్న, ఏసు రాజు, ఎంకోబు పాల్గొన్నారు.

డాక్టర్ సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ల సమస్య తీర్చిన ప్రభుత్వం

- పరిశ్రమల మంత్రి టిజి.భరత్

ప్రజాశక్తి - కర్నూల్ హాస్పిటల్

జిల్లాలోని డాక్టర్ల సర్టిఫికెట్ రెన్యువల్, రీ-రిజిస్ట్రేషన్ ఇతర సేవల కొరకు జిల్లాలోనే రిజిస్ట్రేషన్ యూనిట్ ఏర్పాటు చేసి డాక్టర్ల రిజిస్ట్రేషన్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తీర్చిందని పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టిజి.భరత్ అన్నారు. శనివారం ఉదయం కర్నూలు మెడికల్ కాలేజ్ కాంప్లెక్స్‌లో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన డాక్టర్ సర్టిఫికెట్ల రిజిస్ట్రేషన్ యూనిట్‌ను మంత్రి టిజి.భరత్ ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎల్లప్పుడూ ప్రజలకు మంచి చేయాలని, నూతనగా ఆలోచించే స్వభావం కలవారన్నారు. దానిలో భాగంగా ప్రజలకు 500 సర్వీసులతో వాట్సాప్ గవర్నెన్స్‌ను అభివృద్ధి చేశారన్నారు. మన రాష్ట్రంలో ఉన్న డాక్టర్లు వారి సర్టిఫికేట్ల రిజిస్ట్రేషన్లు, రీ- రిజిస్ట్రేషన్‌లు ఇతర సేవలను ఎక్కడికక్కడ జిల్లాలో చేయించే ఏర్పాట్లు చేశారన్నారు. గతంలో రిజిస్ట్రేషన్ల కోసం విజయవాడకు వెళ్ళవలసి వచ్చేదని, విజయవాడకు వెల్లడం,ఏదైనా సర్టిఫికెట్ తక్కువ అయితే తిరిగి వెనక్కి రావడం చాలా శ్రమతో , ఖర్చుతో కూడుకున్న వ్యవహారంగా ఉండేదన్నారు. డాక్టర్ తమ విలువైన సమయం వెచ్చించడం 60 సంవత్సరాలు పై బడ్డ డాక్టర్లకు ఇంకా కష్టంగా ఉంటుందన్నారు. ఆ కష్టాల నుండి డాక్టర్లను విముక్తి చేశారని తెలిపారు. ఇప్పుడు జిల్లా కేంద్రంలోనే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించారన్నారు. అందుకు మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని అన్నారు. ఇటువంటి సేవలను డెంటల్ డాక్టర్లకు కూడా వర్తింప చేసే చర్యలు చేపట్టాలని ఛైర్మన్‌ను మంత్రి కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు (ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్)మాట్లాడుతూ జిల్లా స్థాయిలోనే రీ-రిజిస్ట్రేషన్ , రెన్యువల్ చేయించే సేవలను తీసుకుని వచ్చామని, ప్రతి శనివారం, ఆదివారం ఈ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. గతంలో రూ40 వేల నుండి రూ. 50 వేల వరకు ఉంచి రీ-రిజిస్ట్రేషన్‌ను ఇప్పుడు 75 సంవత్సరాలు పైన ఉన్న వారికి రూ.6 వేలకు, 75 సంవత్సరాలు లోపల ఉన్నవారికి రూ.8 వేలకు రిజిస్ట్రేషన్ చేస్తున్నారన్నారు. ఐదు సంవత్సరాల కాలం కంటే మూడు నెలల ముందు గా కూడా రెన్యువల్ చేసుకోవచ్చన్నారు. బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి చేసిన వారు ఆన్‌లైన్ లోనే రెన్యువల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ చాలామంది డాక్టర్లు రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయించుకొనకుండా ప్రాక్టీస్‌లో ఉంటారని, దీనివల్ల వారి వైద్య వృత్తికి ఇబ్బందులు కలుగుతాయని , ఇప్పుడు విజయవాడకు వెళ్లకుండా కర్నూల్లోనే రెన్యువల్ , రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉన్నందున డాక్టర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ విధమైన ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని మెడికల్ కౌన్సిల్‌ను అభినందించారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరి ఇండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినర్సమ్మలు మాట్లాడుతూ డాక్టర్లకు ఈ విధమైన మంచి అవకాశం కల్పించిన మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీహరి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల ప్రొఫెసర్ లు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న మంత్రి భరత్

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు

ప్రజాశక్తి-గూడూరు

కార్మికులను బానిసలుగా మార్చే కార్మిక కోడ్లను రద్దు చేయాలని, కోరుతూ ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు పిలుపునిచ్చారు. గూడూరు సిఐటియు మండల కమిటీ సమావేశం గూడూరు సిఐటియు కార్యాలయంలో డివిజన్ కార్యదర్శి జె.మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఎండి.అంజిబాబు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల మధ్య భావోద్వేగాలతో, కులాల మధ్య మతాల మధ్య భేదాభిప్రాయాలను సృష్టిస్తూ దేశ ఐక్యతను దెబ్బతీస్తున్నారని తెలిపారు. దేశంలో అవినీతి పెరిగిపోయిందని గత కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు పాల్పడుతూ నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తూ దేశ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందన్నారు. 2014 ఎన్నికల ముందు కార్పొరేట్లతో కలిసి విస్తారంగా ప్రచారం చేసిన బిజెపి అధికారంలోనికి వచ్చిన తర్వాత ఎవరు చేయలేనంత అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రజలను దేశం కోసం ధర్మం కోసం అని భక్తి పేరట భావోద్వేగాలకు గురిచేస్తూ ప్రజల దృష్టిని పక్క దారిని పట్టిస్తున్నదన్నారు. కార్పొరేట్లకు ప్రభుత్వ సంస్థలను అప్పజెప్పడమే కాకుండా ప్రజలపై అనేక రకాల భారాలు వేస్తూ ప్రజలను అప్పులపాలు చేస్తూ మానసిక ధైర్యాన్ని దెబ్బతీస్తుందని తెలిపారు. బ్రిటిష్ వాడి కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడి దారులకు కార్పొరేట్లకు దోచుకోవడానికి అడ్డంగా ఉన్నాయని రోజు రోజుకు కార్మిక చట్టాలను తూట్లు పొడుస్తూ కార్మిక కోడ్లను కార్మికులకు తెలియకుండానే అమలు చేస్తున్నారని అన్నారు, అంగన్ వాడి,ఆశ వర్కర్స్, విఒఎ, ఆర్‌పి, విఆర్ఎ, హెల్త్ వర్కర్లకు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వకుండా పని ఒత్తిడి పెంచి ఉద్యోగాలు వదిలి పారిపోయే విధంగా ఒత్తిడి చేస్తున్నారని, హమాలి కార్మికులు అసంఘటిత కార్మికులు అనేక సంవత్సరాల నుండి సంక్షేమ బోర్డు కోసం పోరాటం చేస్తున్న పట్టించుకోకపోగా వారిపైనే నిర్బంధాలను విధిస్తున్నారన్నారు. పని హక్కు లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ లు అమలులో రాష్ట్ర కూటమి ప్రభుత్వం అన్ని రాష్ట్రాల కన్నా ముందు ఉన్నదని, రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో మంత్రులు 10 గంటలు పని విధానాన్ని అమలు చేయాలని తీర్మానించడం లేబర్ కోడ్ ల అమలులో ఇదొక భాగమని రాష్ట్ర కూటమి ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ కార్మికుల కడుపు కొట్టడానికి చూస్తున్నదని లేబర్ కోడ్లు అమలు చేస్తే కార్మిక ఉద్యమాలు మరింత పెరుగుతాయని, రాబోవు రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కార్మికులు తగిన బుద్ధి చెబుతారని, వారన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లను రద్దుచేసి పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని అన్నారు. ఈనెల 9న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సిఐటియు మండల అధ్యక్షుడు గుంటప్ప, మండల నాయకులు వెంకటేశ్వర్లు, దానమన్న, హమాలి కార్మికులు భూత రామాంజనేయులు, గజ్జలన్న, ఆర్‌పి ఉద్యోగుల సంఘం నాయకులు భారతి, పార్వతి, ప్రభావతి, మున్సిపల్ కార్మిక సంఘం నాయకుడు శాంతన్న, తదితర కార్మికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అంజిబాబు



మల్లెల ఆల్ఫ్రెడ్ రాజును సన్మానిస్తున్న నాయకులు

రాష్ట్ర వికలాంగుల ఐక్య సంఘాల వేదిక

గౌరవాధ్యక్షులుగా డాక్టర్ ఆల్ఫ్రెడ్ రాజు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్ర వికలాంగుల ఐక్య సంఘాల వేదిక గౌరవాధ్యక్షులుగా పట్టణా నికి చెందిన మల్లెల గ్రూప్స్ అధినేత డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు ఎంపికయ్యా రు. శనివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వికలాంగుల సాధికారత ఫొరం (డిఇఎఫ్) అధ్యక్షులు బీసీ.నాగరాజు మాట్లాడారు. ఆల్ఫ్రెడ్ రాజును విజయవాడ సమావేశంలో ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈనెల 22న శ్రీవెంకటేశ్వర కల్యాణ మండపంలో జరిగే వికలాంగుల సాధికారత ఫోరం (డిఈఎఫ్) ఆవిర్భావ దినోత్సవ సభకు సంబంధించిన గోడపత్రికలు ఆవిష్కరించినట్లు చెప్పారు. ప్రధాన కార్యదర్శి కె.ఈరన్న, ఉపాధ్యక్షులు కమతం వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రశాంత గ్రామాల్లో వైసిపి చిచ్చు

- పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసిందేవరు? - మాజీ ఎంపిపి జ్ఞానేశ్వర్ గౌడ్

ప్రజాశక్తి - వెలుర్తి

ప్రశాంత గ్రామాల్లో చిచ్చుపెట్టేలా వైసిపి వారు వ్యవహరిస్తున్నారని మాజీ ఎంపిపి జ్ఞానేశ్వర్‌గౌడు అన్నారు. శనివారం తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. టిడిపి బడుగు, బలహీన, దళితుల పార్టీ అని అన్నారు. రాజకీయంగా వారికి పార్టీలో, ప్రభుత్వంలో పదువులు ఇచ్చి సత్కరించిన పార్టీ టిడిపి అని అన్నారు. వాస్తవాలు ప్రజలకు చెప్పకుండా ఆవాస్తవాలను ప్రచారం చేస్తూ రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తున్నారని అన్నారు. ఇంట్లోనే అభిప్రాయ బేధాలుం టాయని అలాంటిది పార్టీలో సహజమేనన్నారు. అయినా మా పార్టీలో మీ జోక్యమేంటని ప్రశ్నించారు. ఏదైనా సమస్య ఉంటే మేము పరిష్కరించుకుంటామని తెలిపారు. ఇతరులను ఒక వేలు ఎత్తిచూపితే మూడు వేళ్లు మనవైపై ఉంటాయని తెలుసుకోవాలన్నారు. ఏదైనా మాట్లాడితే సభ్యత, సంస్కారం తో ఆలోచనతో మాట్లాడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వైసిపిలోకి వచ్చింది ఎవరో ప్రజలకు బాగా తెలుసన్నారు. నాడు స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పోటీకి నిరాకరించడంతో దీనిని అలుసుగా తీసుకొని దొంగ ఓట్లు, రిగ్గింగ్ ద్వారా వైసిపి వారు ఎంపిపి, జడ్‌పిటిసి, సర్పంచి ఎన్నికల్లో గెలిచిన విధానం రాష్ట్రమంతటా తెలుసన్నారు. దాదాపు మూడు దశాబ్దాలుగా నిస్వార్థంగా ప్రజల కు రాజకీయాల ద్వారా సేవచేస్తున్నామన్నారు.

పంచాయతీ నిధులు దుర్వినియోగం: అగ్రికల్చర్ గదులు కడతానని రూ.5 లక్షలు. గురుకుల పాఠశాలలో జువాలజీ ల్యాబ్ కు రూ.2లక్షలు, కెమెస్ట్రీ ల్యాబ్ పేరిట రూ.2 లక్షలు, రూఫ్ శ్లాబ్‌కు రూ.2లక్షలు, ప్రధానమంత్రి జలజీవన్ కింద రూ.1కోటి 80 లక్షలు, పార్వతయ్య బావి దగ్గర నీళ్ల ట్యాంకు ఖర్చు పేరిట స్వాహా, మోటర్లు లేవని బిల్లులు పెట్టి స్వాహా, 2020 నుంచి 2024 వరకు 8 మంది పంచాయతీ కార్మికుల పేరిట జీతాలు స్వాహా, జ్యోతిబాపూలేలో 12 మంది సిబ్బందిని వైసిపి వచ్చిన వెంటనే తీసేశారన్నారు. రికార్డుల్లో 40 మంది కార్మికులకు జీతాలు అని చెప్పి ఎంత మందికి ఇచ్చారు, ప్రతేడాది వీధి దీపాల కోసం రూ.లక్షల సర్పంచు భర్త డ్రా చేసుకొని స్వాహా చేశారని ఆరోపించారు. పంచాయతీ నిధుల దుర్వినియోగంపై జిల్లా ఉన్నతాధికారులు ఆడిట్ నిర్వహించాలని కోరారు. వీరభద్రుడు, ఐజయ్య, మల్లిబార్జున, అనకలకిట్టు, పరమేశ్, ఆనందు, హరి, నాగనూరి,రఘు పాల్గొన్నారు.